# చట్టానికి లోబడి ఆసుపత్రులను నిర్వహించాలి



2వ పేజీలో...

కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 05, ఆగస్టు 2023 | 16 పేజీలు

# కాసుల కోసం కక్కుర్తి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోని లింగనిర్ధారణ పరీక్షలు, అబార్షన్స్ చేసిన ఆసుపత్రుల వైద్యులపై కేసులు నమోదు చేస్తారు. అయినా కొందరు వైద్యులు యథేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో అనేక ఆసుపత్రులు ఉండగా, మెట్‌పల్లి, కోరుట్ల, రాయికల్, ధర్మపురి మున్సిపల్ కేంద్రాలలో ప్రసూతి ఆసుపత్రులు ఉన్నాయి. కాగా ప్రభుత్వం జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి, నూతనంగా జనరల్ ఆసుపత్రి ఏర్పాటు చేయడం, మాతశిశు కేంద్రం ఏర్పాటు చేయడం ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం, తప్పని సరిగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్యులకు టార్గెట్ పెట్టడంతో పాటు సాధారణ కాన్పులు చేయాలని ప్రతి రోజు సమీక్షలు పెడుతున్నారు.

- యథేచ్ఛగా లింగనిర్ధారణ పరీక్షలు
- విచ్చలవిడిగా అబార్షన్లు చేస్తున్న వైనం
- ఆడ అని తేలడంతో గర్భంలోనే హతమారుస్తున్న వైద్యులు
- డబ్బులకై లింగనిర్ధారణ పరీక్షలు, అబార్షన్‌లు చేస్తున్న వైద్యులు

2 లో..

## గ్రామపంచాయతీ పనులపై క్షేత్రస్థాయి సమావేశాలను నిర్వహించాలి



2లో...

- 3,4 క్రీడా ప్రాంగణాల నిర్వహణకు ఒక ప్రత్యేకాధికారిని నియమించాలి
- ప్రతి ఎంపీడీఓ నెలలో 10 గ్రామాలను విజిట్ చేయాలి
- ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మలిచి ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలి
- జిపి భవనాలను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని గ్రామపంచాయతీలలో నిర్వహించే ప్రతి పనిని క్షేత్రస్థాయిలో ఎంపీడీఓలు సమీక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి మండల, మున్సిపల్ పరిధిలలో నిర్వహించే పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 313 గ్రామపంచాయతీలు 89 హబిటేషన్లలో నిర్వహిస్తున్న ప్రతి పనిని ప్రగతిలో ముందుంచేలా అధికారులు కృషి చేయాలని, లేబర్ మెబిలైజేషన్ జరగాలని, హరితహారంలో మండల స్థాయిలో ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని, మొక్కలు నాటడానికి వర్షాకాలం అనువైనందున గుంతలు తీసే పనులు ప్రారంభించాలని, ఇప్పటికే తీసిన గుంతలలో మొక్కలు నాటడంతో పాటు జియో ట్యాగింగ్ కూడా పూర్తి చేయాలని, మొక్కలను నాటడంతో పాటు సంరక్షించడంపై రైతు వేదికలలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు



16లో...

## సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**ఎస్పీ ఎగ్గడి భాస్కర్**




2లో...

- పోలీసు స్టేషన్ ఎస్సై కిరణ్‌కుమార్ పనితీరు భేష్
- వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీసు స్టేషన్ ఎస్పీ తనిఖీ

**కథలాపూర్, ప్రభాతవార్త:** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీసులు విధులు నిర్వర్తించాలని, సైబర్ నేరాలల నివారణకై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు.

# గ్రామపంచాయతీ పనులపై క్షేత్రస్థాయి సమావేశాలను నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..





జిల్లాలో చేపట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలను పూర్తి చేయాలని, క్రీడా ప్రాంగణాల నిర్వహణకు ప్రతి మూడు, నాలుగు క్రీడాప్రాంగణాలకు ఒక ప్రత్యేకాధికారిని ఎంపీడీఓలు నియమించాలని తెలిపారు. క్రీడా ప్రాంగణాలలో పిచ్చి మొక్కలు లేకుండా క్రీడలకు సిద్ధంగా ఉండేలా క్రీడాప్రాంగణాలను శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. డ్రైనేజీ, మ్యాజిక్ సోక్పిట్ల నిర్మాణాలు పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని, జిల్లాలోని ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మలిచి కరీంనగర్‌ను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. సానిటేషన్ పనులను సక్రమంగా జరిగేలా చూడాలని, సానిటేషన్ కొరకు ఇచ్చిన మెటీరియల్‌లో వినియోగించిన, వినియోగించాల్సి న వాటి నివేదికను పంపించాలని అన్నారు. గ్రామపంచాయతీలలో ఆధాయాభివృద్ధి మార్గాలు జరిగేలా చూడాలని, ఆ దిశగా చేపట్టిన ప్రతి ఎంపీడీఓ వారి మండలాల్లో జరిగిన, జరుగుచున్న అభివృద్ధి పనులను వారంలో 2 నుండి 3 సార్లు, నెలలో 10 గ్రామాలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా గుర్తించిన పనులను సక్రమంగా జరగాలని, ముందుగా నిర్ణయించిన ప్లాన్ ప్రకారమే నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు జరగాలని తెలిఆపరు. గ్రామపంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలకు పంట పొలాలల్లో ఇసుకమేట తొలగించేందుకు ఆలోచించాలని సూచించారు. అనంతరం మున్సిపాలిటీ వారిగా చేపడుతున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణాలు, వైకుంఠధామాలు, దోభీఘాట్, తెలంగాణకు హరితహారం మొదలగు పనుల ప్రగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పనులలో పెండింగ్‌లో ఉన్నవాటిని త్వరగా పూర్తి చేసే దిశగా కృషి చేయాలని, అంగారిక టౌన్ షిప్‌లో రోడ్డు మార్గాలను, ఇద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. జిల్లాలో సివిల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే దిశగా పనులు చేపట్టాలని, అధికారులు సమన్వయంతో ఇచ్చిన లక్ష్యాలను అధిగమంచేలా ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలని, తెలంగాణ క్రీడా ప్రాంగణ నిర్మాణాలను పూర్తిచేసి, వాటిని శుభ్రంగా ఆటల కోసం సిద్ధంగా ఉండేలా చూడాలని, ఎస్ఎస్‌జిలో గ్యాప్ లేకుండా చూడాలని, క్షేత్రస్థాయిలో ప్రతినెల గ్రామపంచాయతీలలో చేపట్టే పనులను నెలలో 10 రోజులు పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో చేపట్లే సానిటేషన్ పనులకు సంపూర్ణ సమగ్ర నివేధికను రూపొందించి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి, ఈఈ పీఆర్ శ్రీనివాస్, డిపిఒ వీరబుచ్చయ్య, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, డిఆర్డిఒ శ్రీలత, డిప్యూటీ సీఈఓ పవన్‌కుమార్, ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాసుల కోసం కక్కుర్తి

మొదటి పేజి తురువాయి..

దీంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసూతి కేసులు పెరుగడంతో పాటు సాదారణ కాన్పులు ఎక్కువగానే అవుతున్నాయి. ఈ కారణంగా జిల్లాలో ప్రసూతి ఆసుపత్రులు ప్రసూతి కేసులు తీవ్రంగా తగ్గాయి. దీంతో ప్రసూతి ఆసుపత్రుల వైద్యులు కొందరు ప్రసుపత్రులను నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్ ప్రాతంలోని అశోక్ నగర్‌లో ఉన్న మూడు ఆసుపత్రులు, అలాగే పాత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మరో ఆసుపత్రిలో అలాగే మెట్‌పల్లి కొరుట్ల లోని ఆసుపత్రులలో పాటు రాయికల్, ధర్మపురి ప్రాంతాలలో ఆసుపత్రులలో లింగనిర్ధరణ పరిక్షలతో పాటు, అబార్షన్లు చేస్తుంటారు. ఈ నెపథ్యంలో కొందరికి ఇద్దరు ఆడవారు జన్మించగా మరోసారి గర్భం దాల్చగా మూడవ సారి ఆడ శిశువు జన్మనిస్తదని బావిస్తు ఎన్ని డబ్బులు పోయిన పరవలేదని లింగనిర్ధరణ పరీక్షలు చేయించుకుంటున్నారు. దీనికి రేటుగా 25 వేల నుండి 30 వేల వరకు వైద్యులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఆడ అని తెలువగానే అబార్షన్ కు మరో 20 వేలు రూపాయలు తీసుకోని అబార్షన్ చేస్తున్న పలువురు ఆరోపిస్తున్నారు. ఇంతే కాకుండా ఎవరికి తెలియకుండా అబార్షన్లు చేస్తు డబ్బులు అనేకంగా వైద్యులు దండుకుంటున్నారు. ఈ లింగ నిర్ధరణ పరిక్షలు చేస్తు, అబార్షన్‌లు చేయగా అధిక రక్త శ్రావం అయి ఒకరిద్దరు మృతి చెందగా, కొందరు ప్రాణపాయ స్థితికి రాగా కరీంనగర్, హద్రాబాద్ అసుపత్రులకు పంపిస్తు చేతులు దులుపుకుంటున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత వైద్యశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు తీవ్రంగా అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా లింగనిర్ధారణ పరీక్షలు, అబార్షన్‌లు వైద్య శాఖ ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి ఇలాంటివి జరుగకుండా అరికట్టాలని, ఇలాంటివి చేస్తున్న ఆసుపత్రి వైద్యులపై కేసులు నమోదు చేసి ఆసుపత్రులు సీజ్ చేయాలని పలువురు కోరుతున్నారు.

### వైద్యులపై కేసులు నమోదు చేసి,ఆసుపత్రులను సీజ్ చేస్తాం

### పుప్పాల శ్రీధర్, జిల్లా వైద్యాశాఖ అధికారి, జగిత్యాల



జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో లింగనిర్ధారణ పరీక్షలు, ఆబార్షన్లు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, పూర్తి సమాచారంతో ఆయా ఆసుపత్రులపై డెకా ఆపరేషన్లు చేస్తామని, పట్టుబడ్డ వైద్యులపై కేసులు నమోదుచేసి ఆసుపత్రులు సీజ్ చేసి, లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

## సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి : ఎస్పీ ఎగ్గడి భాస్కర్

మొదటి పేజి తురువాయి..

మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ముందుగా ఎస్పీ పోలీసు స్టేషన్‌కు చేరుకోగా పోలీసులు గౌరవ వందనం చేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పైనా వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలన్నారు. గతంలో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. అసాంఘిక కార్యకలపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు ప్రజలు తెలుపాలని సూచించారు. పోలీసు స్టేషన్‌లో సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తునాన్రి, పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 15నిమిషాలో చేరుకునే విధంగా పనిచేస్తున్నారన్నారు. పోలీసు స్టేషన్‌లో ఎస్సై కిరణ్‌కుమార్‌తో పాటూ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగా ఉందని కొనియాడారు. పోలీసులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని బాధితులు ఏ సమయంలోనైనా పోలీసుస్టేషన్‌కు వస్తే న్యాయం అందేలా చూడాలన్నారు. బాధితుల ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచరాదని, సాంకేతికంగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. డయల్ 100కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందిచి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించాలన్నారు. విలేజ్ పోలీసు ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి, మొక్కలు నాటి, సిబ్బంది పనితీరు, డ్యూటీ పరంగా, ఆరోగ్య పరంగా ఏమైనా సమస్యలున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీంద్రరెడ్డి, ఎస్సై కిరణ్‌కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చట్టానికి లోబడి ఆసుపత్రులను నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..



– జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

కరీంనగర్ ప్రభాతవార్త: జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులన్ని చట్టానికి లోబడి నిబంధనాలను పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులన్ని హాస్పిటల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్‌లో సూచించిన మేరకు అన్ని నిబంధనలు పాటించాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను, ఫైర్ నిబంధనలు, హాస్పిటల్ ద్వారా వెలువడే బయోమెడికల్ వేస్టేజి సూచించిన మేరకు జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ సుబ్బారాయుడు, ఎసిఎల్‌బి ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న, ఐఎంఎ సెక్రటరీ రాంకిషన్, ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లి అరోగ్యంతోనే బిడ్డకి మేలు

## జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమలత

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 04, ప్రభాతవార్త:



మండల ఐసిడిఎస్ సెక్టర్ పరిధిలో తల్లిపాల వారోత్సావాల్లో భాగంగా బాలింతల పౌష్ఠికాహారం ప్రాముఖ్యత మరియు సీమంతాల కార్యక్రమంను శుక్రవారం నాడు నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని(ఈపి) ప్రేమలత హాజరైయ్యారు ఈసందర్భంగా అమె మాట్లాడుతూ తల్లిపాలతోనే బిడ్డలకు అరోగ్యం అని బాలింతలు పౌష్ఠికాహారం విషయంలో అశ్రద్ద వహించవద్దు అని తల్లి అరోగ్యంతోనే బిడ్డకు మేలు జరుగుతుంది అని ఇప్పుడు బలమైన అహారం తీసుకోవడం వలన భవిష్యత్‌లో ఇబ్బందులు లేకుండా ఉంటాయి అన్నారు అంగన్‌వాడీల ద్వారా అందించే అన్ని రకాల సౌకర్యాలను ఉపయోగించుకోవలన్నారు దాని కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా న్యూట్రీన్‌కిట్లను అందజేస్తుందన్నారు అనంతరం వెంకటాపురం సెక్టర్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలకు సీమంతాలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తు ప్రధాన వీదుల్లో ర్యాలీ నిర్వహించి అవగహన కల్పించారు ఈకార్యక్రమంలో జెడ్‌పిటీసి పాయం రమణ, సిడిపివో శీరిష, ఎసిడిపివో ముత్తమ్మ, సూపర్‌వైజర్‌లు చంద్రకళ, పుష్పావతి, రమాదేవి తదితరులు పాల్గోన్నారు.

# టేకుమట్ల నూతన తహాశీల్దార్‌గా మంజుల

టేకుమట్ల, ఆగస్టు 04, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల తహాశీల్దార్‌ల బదిలీలు జరుపగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్లలో తహాశీల్దారుగా విధులు నిర్వహించిన వై రామారావు ఖమ్మం జిల్లాలకు బదిలీపై వెళ్లారు. ములుగు జిల్లా వెంకటాపూర్ తహాశీల్దారుగా విధులు నిర్వహించిన పి మంజుల టేకుమట్ల మండల నూతన తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన పి మంజులను తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ భాస్కర్ మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, విఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.



# ఏఎన్ఎంల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామకం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



అవ్వ బువ్వ పెట్టదు.. అడుక్కొని తిననివ్వదు.. అన్న విధంగా ప్రభుత్వ పాలన ఉందని, వైద్య, ఆరోగ్య శాఖలో రెండోవ స్థాయి ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేసారు. శు క్రవారం వైద్య, ఆరోగ్య అనుబంధ సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైద్రాబాద్‌కు బయలుదేరేందుకు రెండోవ స్థాయి ఏఎన్ఎంలు సిద్దమవుతుండగా, ఒక్కసారిగా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, ఇల్లందకుంట మండలాల పరిధిలో పోలీసులు ముందస్తుగా వందలాది మందిని అదుపులోకి తీసుకుని ఆరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఏఎన్ఎంలు సంధ్యారాణి, పర్వీన్, శ్యామలలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఐదు మండలాల పరిధిలో ముందస్తుగా అదుపులోకి తీసుకున్న రెండోవ స్థాయి ఏఎన్ఎంలను పోలీసులు మధ్యాహ్నం వరకు వారి అదుపులో ఉంచుకుని, వ్యక్తిగత పూచికత్తుపై వారిని వదిలిపెట్టారు. ఈ సందర్బంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ గత 16 సంవత్స రాలుగా చాలిచాలని జీతాలతో కాంట్రాక్టు పద్దతిలో విధులు నిర్వర్తిస్తున్నామని, అయినప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. అరెస్టు అయిన వారిలో వందమందికి పైగా ఉన్నారు.

## ఒకేసారి లక్ష రూపాయల ఋణమాఫీ చేయాలి

ప్రభాతవార్త, ఇల్లందకుంట ః



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో ఒకేసారి లక్ష రూపాయల ఋణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పుడు ఎలక్షన్లు దగ్గర పడుతున్న కొద్దీ ఓడిపో తానేమోననే భయంతో ఋణమాఫీ ప్రక్రియను మొదలు పెట్టారని మండల కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమాయక రైతులు ఋణమాఫీ అవుతుందని నమ్మి బ్యాంకుల నుండి పంట పెట్టుబడి కోసం అప్పు తీసుకుంటే, ఇప్పుడు తీసుకున్న అప్పుకు వడ్డీ కూడా సమానమై అప్పు చెల్లించలేక, రెన్యువల్ చేసుకోలేక అప్పుకు సరిసమానమైన వడ్డీ కట్టలేక మింగలేక కక్కలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఒకేసారి లక్ష రూపాయల ఋణమాఫీ చేస్తే ఈ రోజు వారికి ఇలాంటి దుస్థితి వచ్చేదా అని ప్రశ్నించారు? ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం కాబట్టి ప్రభుత్వం ఒకేసారి లక్ష రూపాయల ఋణమాఫీతో పాటు, వాటి వడ్డీని కూడా మాఫీ చేసి పేద రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతీ రైతుకు రెండు లక్షల వరకు ఏక కాలంలో ఋణమాఫీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కళ్లెం తిరుపతిరెడ్డి, అరెల్లి రమేష్‌గౌడ్, గడ్డి శ్రీనివాస్, మర్రి వీరారెడ్డి, రామ్‌రెడ్డి, సప్పి రవి, మంకు ఐలయ్య, పైడిపల్లి కనకయ్య, గురుకుంట్ల స్వామి, దంసాని రమేష్, గురుకుంట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దృష్టికి తీసుకపోయి రైతులకు న్యాయం చేస్తా..

కోనరావుపేట, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వానలతో నష్టపోయిన రైతులకు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకపోయి న్యాయం చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్మెడ లక్ష్మినరసింహారావు హామీ ఇచ్చారు. శుక్రవారం కోన రావు పేట మండలం మరిమడ్ల గ్రామంలో వానలతో నష్టపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించి, రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఇటీవల కురిసిన వానలతో ప్రజానీకం, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతు పక్షపాతిగా పేరు తెచ్చుకున్న సీఎం కేసీఆర్ రైతులకు నష్టం వాటిల్లితే, అదుకునేందుకు ముందు ఉంటాడన్నారు. మూలవాగు పరివాహక గ్రామాకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలో నష్టపోయికుండా శాశ్వత పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా కేటీఆర్‌ని కలిసి చూస్తామన్నారు. ఆయన వెంట వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు.కోనరావుపేట,కొలనూర్ ప్యాక్స్ చైర్మన్‌లు బండనర్స య్యయాదవ్, సంకినేని రామ్మోహన్‌రావు,యూత్ అధ్యక్షుడు ముష్నం జీవన్‌గౌడ్, నాయకులు గంగసాని రమణారెడ్డి, జింక శ్రీనివాస్,పారేళ్ల రాజు,సింగం నారాయణ, గుంటి నాగరాజు,శంకర్, పెద్ద చంద్రం, మ్యాకల శంకర్, దేవయ్య, నర్స య్యలు తెలిపారు.

## ప్రతి ఒక్కరికి దళితబంధు ఇవ్వాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం కింద పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న ప్రభుత్వం. నియోజకవర్గంలోని దళిత కుటుంబంలోని ప్రతి ఒక్కరికి దళితబంధు పథకాన్ని అమలు చేయాలని శుక్రవారం కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్ ఇంచార్జి ఆర్డివో సందీప్‌కు వినతి పత్రం సమర్పించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు పథకం అమలు చేయాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన దళితబంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలోని మున్సిపాలిటీ, మండ లాల్లోని ప్రతి దళిత కుటుంబానికి అమలు చేయాలని అన్నారు. హు జురాబాద్ ఉప ఎన్నిక సందర భంగా నియోజకవర్గంలో చేపట్టిన దళితబంధు పథకాన్ని ప్రభుత్వం నేటి వరకు కూడా ప్రతి దళిత కుటుంబానికి అందించకపోవడంతో పథకానికి నోచుకుని దళితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. దళితబంధు పథకం సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, అందరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని కృష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, కార్యదర్శులు ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, వెంకట్‌రెడ్డి, గంగిశెట్టిరాజు, జీడి మల్లేష్, శనిగరపు రవి, రాంబాబు, మధులతో పాటు పలువురు బిజెపి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 2వ ఏఎన్ఎం లను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు


జమ్మికుంట, ప్రభాత వార్త:

వైద్య, ఆరోగ్య అనుబంధ సంఘం (సిఐటియు) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు హైదరాబాద్ కు బయలుదేరేందుకు సిద్ధమవుతున్న 2వ ఏఎన్ఎంలను వారి వారి ఇండ్ల వద్ద నుంచి జమ్మికుంట పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా 2వ ఏఎన్ఎం లు సాజిదా పర్వీన్, శ్యామల, సంధ్యారాణి మాట్లాడుతూ.... గత 16 ఏళ్ళుగా చాలీచాలని జీతాలతో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్నామని, అయినప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలో సైతం తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించామని తెలిపారు. అయినప్పటికి పాలకులకు మాపై



కనికరం లేదంటూ మండిపడ్డారు. జీవో నెం. 16 ప్రకారం మెయిన్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసిన విధంగానే తమను కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కాగా పోలీసులు అరెస్టు చేసిన వారిని సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో వజ్ర, రమ, కవిత, తిరుమల, రజిత, హైమవతి, మణెమ్మ తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## అట్రాసిటి పై ఏసిపి విచారణ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఎరుకల కులస్థుడైన సార్ల శ్రీనివాస్ ను అదే గ్రామానికి చెందిన మహామ్మద్ అఫ్సర్ తో అతని కుమారులు కులం పేరుతో దూషించినందున బాధితుని ఫిర్యాదు మేరకు శుక్రవారం చల్లూరు పంచాయతీ ఆవరణలో ఏసిపి జీవన్ రెడ్డి సాక్షులను బహిరంగ విచారణ జరిపారు. ఈ విచారణలో ఎస్ఐ ఆసిఫ్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి,దమ్మన్నపేట్ గ్రామం మధ్యలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురి ద్విచక్ర వాహనదారులకు గాయాల య్యాయి. వివరాలిలా ఉన్నాయి. ధర్మపురి మండలం జైనా గ్రామానికి చెందిన గుర్రాల లక్ష్మణ్ వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై జైన నుండి ధర్మపురి వైపు తిరిగి వస్తుండగా నక్కలపేట గ్రామానికి చెందిన కామెరా కళ్యాణ్ ద్విచక్ర వాహనంపై దమన్నపేట వైపు వెళ్తున్నాడు.మార్గమధ్యన ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా ఢీకొట్టుకోవడంతో లక్ష్మణ్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.కళ్యాణ్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

## అనుమానస్పద స్థితిలో యువకుని మృతి

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతానికి చెందిన షేక్ సమీర్ (22) అనే యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం పట్టణ శివారులోని డీ-40కెనాల్‌లో యువకుని మృతదేహం ఉందని సమాచారం మేరకు చేరుకొని అట్టి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు. యువకుడు గత రెండు రోజుల క్రితం ఇంటి నుండి బయటకు వెళ్లి, శుక్రవారం కెనాల్ శవంమై తేలాడు. మృతుని తండ్రి అమీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. సమీర్ మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

## కోర్టు దిక్కరణ కేసులో ముగ్గురు వ్యక్తుల రిమాండ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతూ కోర్టు దిక్కరణ కేసులో మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులను శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మహేష్ తెలి పారు. గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లి గ్రామానికి చెందిన గాధం లచ్చయ్య, గాధం దేవేంద్ర, గాధం సత్తవ్వలు కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతుండగా వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పర్చగా, జిల్లా న్యాయమూర్తి పై ముగ్గురికి రిమాండ్ విధించగా, వారిని కరీంనగర్ జైల్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై ఇంటింటా అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రతపై వైద్య సిబ్బంది ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంభీరావుపేట మండలంలోని ముస్తాఫనగర్ గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఎప్పటికప్పుడు సరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలని నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని ఇంటింటా అవగాహన కల్పించారు. అదేవిధంగా ముస్తాఫనగర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 20 లక్షలు మంజూరు చేయగా భవన నిర్మాణానికి స్థలం పరిశీలించారు. కార్యక్రమంలో వైదాధికారులు వేణుగోపాల్, లింగన్నపేట సిహెచ్ఓ రమేష్, ఉప సర్పంచ్ శివరాత్రి నరుసయ్య, వార్డు సభ్యులు బండ రమేష్, హెల్త్ సూపర్‌వైజర్ ఫయాజ్, సువార్త, ఏఎన్ఎం పద్మావతిలతో పాటు ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో, రాష్ట్రంలో ఈసారి ఎగిరేది కాంగ్రెస్ జెండానే

- పెద్దపల్లిలో అంతా అవినీతి పాలన
- ఎమ్మెల్యే అవినీతితోనే కాంగ్రెస్‌లో చేరికలు
- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి
- పెద్దపల్లి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరిన బిఆర్ఎస్ నేతలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఈసారి కేంద్రంలో, రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణా రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజక వర్గంకు నుంచి బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో వారు చేరారు. ఈ సందర్భంగా వారికి రేవంత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పెద్దపల్లి నియోజక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే బిరుదు మాజమల్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్య, గంటా రమేష్, కలవేన మహేందర్, పెద్దపల్లి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు, జూలపల్లి మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మేరుగు యాదగిరి, పెద్దపల్లి మండలం నుంచి దేవసాని శంకర్, పూదరి కిషన్, తోట రమేష్, పూదరి జయప్రకాష్, గాండ్ల రవి, గురి లక్ష్మయ్య, రేణుకుంట నరేష్, కొట్టె శ్రీనివాస్, రంగాపూర్ ఉప సర్పంచ్ గుండు లస్మయ్య, కలబోయిన నరేందర్, మాదాసు శ్రీనివాస్, సబితం ఉప సర్పంచ్ మాదాసి శ్రీనివాస్, ఈదునూరి నర్సయ్యతోపాటు మరో 500 మంది మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ సర్కార్లు పాలనలో పూర్తిగా విఫలం అయ్యాయని, కాంగ్రెస్ పార్టీయే ప్రజలకు ప్రత్యామ్నాయమని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ ఒంటెద్దు పోడకలు, అవినీతి అక్రమాలతో విసుగు చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారని అన్నారు. ఇక రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్‌తోనే సామాన్యులకు అందుబాటులో పాలన ఉంటుందని అన్నారు.



## కనుల పండువగా రుద్ర హోమం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



అధిక శ్రావణ మాసం సందర్భంగా లోక కళ్యాణార్థం శ్రీవిద్యాసేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రయాహ్నిక పంచకుండాత్మ శక్తి పంచాయతన యాగం మూడవ రోజు కనుల పండువగా రుద్ర హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాజేశ్వరశర్మ, పాలెపు శ్యాంసుందర్‌శర్మల ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం అర్చనలు, సప్తశతి పారాయణం, లక్ష్మీనారాయణ హృదయ హోమం, నీలకంఠాస్త్రం, అఘోర రుద్రహోమం, సుదర్శన లక్ష్మీ నరిసింహాహోమాలు శాస్త్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాలెపు నర్మదరాజేశ్వరశర్మ, శ్యామ్‌సుందర్‌శర్మ, భీర్నంది భానుమూర్తి, సేవాపతి ప్రవీణ్‌కుమాచారార్య, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు, కాల్వగడ్డ శ్రీరామలింగేశ్వర ఆలయ సభ్యులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఎఎన్ఎంల అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త.



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ 2వ ఎఎన్ఎంలు అసెంబ్లీ ముట్టడికి హైదరాబాద్‌కు తరలివెళ్తుండగా శుక్రవారం చందుర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారన్న పక్కా సమాచారం మేరకు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని, ఇప్పటికైనా ఎలాంటి షరతులు లేకుండా తమ ఉద్యోగాలను రెగ్యూలర్ చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. అరెస్టయిన వారిలో ఎఎన్ఎంలు వజ్ర, విజయ, రాజేశ్వరీ, రమా, జ్యోతి, పద్మ, రజిత, కవిత తదితరులున్నారు.

## ఏఎన్ఎంల ముందస్తు అరెస్టు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అసెంబ్లీని ముట్టడిస్తారన్న సమాచారంతో గంభీరావుపేట మండల సెకండ్ క్యాటగిరీ ఏఎన్ఎంలను పోలీసులు శుక్ర వారం ముందస్తు అరెస్టు చేశారు. పలువురు ఏఎన్ఎంలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిక్‌లో పనిచేస్తున్న తమను ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన 33 రకాల పనులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో చేయడం జరుగుతుందన్నారు. కరోనా సమయంలో కూడా ఎంతో కష్టపడి పనిచేశామని గుర్తుచేశారు. అరెస్టయిన వారిలో ఏఎన్ఎంలు జ్యోతి, రాణి, హేమలత, రాజేశ్వరి, కల్పలత, విజయ, ప్రమీల, భారతిలు ఉన్నారు.

## ఎలక్టోరల్ పార్టిసిపేట్ లిటరసీ కార్యక్రమం

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ పార్టిసిపేట్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 9,10వ తరగతి విద్యార్థులను సభ్యులుగా చేర్చటం జరిగిందని, ఓటు గురించిన అవగాహన కల్పించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఈవీయం మిషన్‌లపై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరు సమర్థులైన వారికి ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకొని నాయకున్ని ఎన్నుకోవచ్చున్నారు. పాఠశాల నుండి ర్యాలీగా బయలుదేరి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు రవికుమార్, సుధ, ధరందీప్, ఏడుకొండలు, రాజగోపాల్, వెంకటస్వామి, అశోక్, భాను, శ్రీనివాసమూర్తి, సులక్షణ, భగీరథ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న డిఎస్పీ,రిజర్వ్ ఇన్స్పెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఎసిపిగా బదిలీపై వెళుతున్న డిఎస్పీ శ్రీనివాస్,జిల్లా నుండి అదిలాబాద్ జిల్లాకు బదిలీ అయిన రిజర్వు ఇన్స్పెక్టర్ నవీనను జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ శాలువాతో సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయాన్ని సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం బదిలీపై వెళ్తున్న డిఎస్పీ శ్రీనివాస్,ఆర్ఐ నవీన్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వర్తించిన విధులు సంతృప్తి నిచ్చాయని పోలీస్ అధికారులు,సిబ్బంది సహకారం మరువలేనిది అని అన్నారు.

## ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఒక్కటి నుండి ఐదు తరగతుల విద్యార్థులలో తెలుగు, గణితం, ఆంగ్లంలపై కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడానికి మండల స్థాయి ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ పాఠశాలలో ఇట్టి కార్యక్రమం నిర్వహించారు. ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులలో భాగంగా భోధనా నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి చంటి గంగారాం, కాంప్లెక్స్ నోడల్ అధికారి లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, శ్రీరామ్, మనోహర్, రిసోర్స్ పర్సన్స్ దేవేంద్రం, దేవరాజులతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ జారీ

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ డైరెక్టర్, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లాలోని మెట్‌పల్లి సర్కిల్‌లోని 25మద్యం దుకాణాల నిర్వాహణకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాధ అన్నారు. మెట్‌పల్లి సర్కిల్‌లో 25దుకాణాలుండగా కలెక్టర్ సమక్షంలో నాలుగు మద్యం దుకాణాలు ఎస్సీలకు, రెండు మద్యం దుకాణాలు గౌడ కులస్థులకు, మిగిలిన 19దుకాణాలు జనరల్ కేటాగిరికి కేటాయించినట్లు తెలిపారు. దరఖాస్తు దారులు ప్రొహిభిషన్ అండ్ ఎక్సైజ్ జగిత్యాల, హైదరాబాద్ స్టేషన్‌ల యందు ఈ నెల 4వ తేది నుండి 18వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించ బడుతాయని, దరఖాస్తుదారులు వినియోగించుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను ఈ నెల 21వ తేది ఉదయం 11గంటలకు విరూపాక్షి గార్డెన్స్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా పద్దతిన దుకాణాలు కేటాయించబడుతాయన్నారు. .

## వీధి లైట్లను పునరుద్దరించాలని వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రతి వార్డులో గత రెండు నెలల నుండి పదుల సంఖ్యలో వీధి లైట్లు రావడం లేదని, ఇట్టి వీధి లైట్లను పునరుద్ద రించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ డీఈఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి దీపాలు రావడం లేదని కంప్లైయింట్స్ చేసిన సిబ్బంది లైట్లకు సంబంధించిన మెటిరియల్స్ లేదని సమాధానం చెప్పడం శోచనీయమన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇట్టి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, ఉపాధ్యక్షుడు ఏఏ.నయీం, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్,సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పలు సంఘాలకు ప్రొసిడింగ్ లేటర్స్ అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని మూడు సంఘాల అభివృద్ధికి రూ. 10లక్షల ప్రొసిడింగ్ లేటర్స్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సంజయ్‌కుమార్ అందజేశారు. పట్టణంలోని ప్రకాశంరోడ్ గోనె కాపు సంఘానికి రూ. 3లక్షలు, కల్లూర్‌రోడ్ స్నేహ మిత్ర సంఘానికి రూ. 3లక్షలు, మున్నూరు కాపు యువజన సంఘానికి రూ. 4లక్షల విలువ చేస్తే ప్రొసిడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అన్ని సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని, ప్రజలంతా కేసీఆర్‌కు మద్దతిచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ గడ్డమీది పవన్, ఎంపీపీ తోట నారాయణ, మెట్‌పల్లి వైస్ చైర్మెన్ చ ంద్రశేఖర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, ఆయా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# ఎఎన్ఎంల అసెంబ్లీ ముట్టడిని భగ్నం చేసిన పోలీసులు

**జగిత్యాల,ప్రభాతవార్త :**



సెకండ్ ఎఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా సర్వీస్‌లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి ఎఎన్ఎంల సంఘాలు పిలుపునిచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ముట్టడిని బగ్నం చేయాలని తెలంగాణలో అన్ని జిల్లాలో సెకండ్ ఎఎన్ఎంలను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. జగిత్యాల జిల్లా నుండి ముట్టడికి తరలి వెళ్లకుండా కోరుట్లలో రెండవ ఎఎన్ఎంల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు గాండ్ల మధురిమ, బీర్‌పూర్, జగిత్యాల, వెల్గటూర్ తదితర పోలీస్ స్టేషన్లో పలువురు ఎఎన్ఎంలను పోలీస్ స్టేషన్‌లో ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు మధురిమ, పడాల మమతలు మాట్లాడుతూ 16 సంవత్సరాల నుండి కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న పురుష హెల్త్ అసిస్టెంట్‌లను ఏ రకంగా అయితే ఎగ్జామ్ లేకుండా రెగ్యులర్ చేశారో అదేవిధంగా మాతో పాటు హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) ని కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని వారు అన్నారు.

## గుల్లకోటలో సీమంతం,అన్నప్రసన్న, తల్లిపాల వారోత్సవాలు

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్స వాల, సీమంతం, అన్నప్రాసన్న కార్య క్రమాలు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో గుల్లకోట గ్రామ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతిగౌడ్, ఎంపిటిసి గొల్లపల్లి శ్రీజమల్లేష్‌గౌడ్, గుల్లకోట వైద్య ఉపకేంద్రం మధ్య స్థాయి ఆరోగ్య సంరక్షణ ప్రధాత మారంపెల్లి రక్షిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ అండాలు, ఎఎన్ఎం బుచ్చమ్మ, ఆశా వర్కర్లు చుంచు సుజాత, బైరి సుజాత, రామగిరి స్వప్న, గొల్ల పల్లి లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు బూసారపు భూలక్ష్మి, పోడేటి సువర్ణ, కొప్పుల పుష్పలత, దావుల గంగజమున, పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే పిల్లలకు శ్రేష్టమైన ఆరోగ్యం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం అని తల్లిపాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని బిడ్డకు తొలి రక్షణ తల్లిపాలేనని అంగన్వాడీ సూపర్వైజర్ సుధారాణి తెలిపారు. శుక్రవారం కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సెంటర్లో పరిధిలోని గర్భిణీలకు బాలింతలకు ముర్రిపాల ప్రాముఖ్యత పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీమంతం, అన్నప్రసన్న, అక్షరాభ్యాసం, నిర్వహించారు. బిడ్డ భవిష్యత్తు ఎదుగుదలకు తప్పనిసరి తల్లిపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సుధారాణి, గ్రామ సర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు ఊట్కూరి మల్లారెడ్డి, అంగన్వాడీ టీచర్లు కాటం ఉమారాణి, ధర్మశెట్టి జ్యోతి, టి.అంజలి, బండపల్లి సుజాత, హెల్త్ వెల్ సెంటర్ సిహెచ్ఓ హారిక, ఆశ వర్కర్లు



బాలింతలు, గర్భిణీలు, తల్లులు, పిల్లలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఎన్ఎంల ముందస్తు అరెస్టు,విడుదల

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలు కాపాడటానికి తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజాసేవ చేసిన తమను అరెస్టు చేయడం బహుమానమా అని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండో ఎఎన్ఎంలు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి ఉండగా వెల్గటూర్ పోలీసులు శుక్రవారం ఉదయం 5 గంటలకు ముందస్తు అక్రమ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లో నిర్బంధించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా ఒప్పందం ఆధారంగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంటే తమ పోరాటాన్ని పట్టించుకోకపోగా జులై 26న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని వారు తెలియజేశారు. ఎఎన్ఎంలను మహిళలను చూడకుండా రాత్రి తెల్లవారు జామున అరెస్టు చేయడం ఏమిటని పోలీసులను ప్రశ్నించారు. అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎండపల్లి 1,2 ఎఎన్ఎం చొప్పదండి విజయలక్ష్మి, పూల సునీత, పైడిపల్లి, చింతల వినోద దేవిలు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## ఛలో కోరుట్ల పద్మశాలి యుద్ధభేరి గోడ ప్రతుల ఆవిష్కరణ

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



కొడిమ్యాల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కోరుట్లలో జరుగుతున్న పద్మ శాలి యుద్ధభేరి కార్య క్రమానికి సంబం ధించిన గోడ పత్రులను శుక్రవారం ఆవిష్క రించారు. ఆగస్టు 13 కోరుట్లలో జరుగు తున్న పద్మశాలి యుద్ధభేరి మహాసభకు కొడిమ్యాల నుండి అధిక సంఖ్యలో విచ్చేసి పద్మశాలి ఐక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల పద్మశాలి పట్టణ అధ్యక్షులు చెన్న దేవేం ధర్, ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాక్షులు మంచాల భూమేష్, ట్రస్ట్ అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్లం పరమేశ్వర్, యువజన సంఘం అధ్యక్షులు మచ్చ రాజు, ప్రధాన కార్యదర్శి వీరబత్తిని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్‌కు సన్మానం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ సమావేశం శుక్రవారం మాజీ ఎంపి, కమిటీ చైర్మన్ మధుయాష్కి అధ్యక్షతన హైదరాబాద్‌లోని గాంధీనగర్‌లో జరిగింది. ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభుషణం, బండ శంకర్, ముంజాల రఘువీర్‌గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మధుయాష్కీని సభ్యులు ఘనంగా సన్మానించారు.

## రమణయ్యను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



హైదరబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందు తుండగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి యశోద హాస్పిటల్ జగిత్యాల పట్టణంలోని రిటైర్డ్ ఉపాద్యాయులు జైశెట్టి రమణయ్య అనారోగ్యంతో హైదరబాద్‌లోని యశో ద హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి యశోద హాస్పిటల్‌లో పరామర్శించారు. సంబంధిత వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.

## ఎంపిపిఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల వెనుగుమట్ల గ్రామంలో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్య క్రమాన్ని ఎంపిపి నక్క శంకరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 94 పశువులు, 21 ఆవులు, 64 గేదెలు, 9 దూడలకు టీకాలు వేయడం జరిగిందని పశువైద్య అధికారి డాక్టర్ మనీషా పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సంధ్య, మతీన్, గోపాలమిత్ర చిట్యాల శ్రీకాంత్, పాడి రైతులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన డిసిసి అధ్యక్షులు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన బద్రి బుచ్చన్న, లొత్తునూర్ గ్రామానికి చెందిన లక్కం మల్లవ్వ అనారోగ్యంతో ఇటీవల మరణిం చగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ నిశాంత్‌రెడ్డి, వెల్గటూర్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శైలేంధర్‌రెడ్డి, సర్పంచ్ గంగాధర్, ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్, చిల్వ కోడూర్ గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బద్రి రవి, నేరెళ్ల మహేష్, దాసరి తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆలయంలో అభిషేకం

**ధర్మపురి,ప్రభాతవార్త :**



సంకటహర చతుర్థి పర్వదినం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాల యంలో శుక్రవారం వేద పండి తులు, అర్చకులు అభిషేకం నిర్వ హిం చారు. ఉదయం వేళలో గణపతి ఉపనిషత్‌లతో అబి షేకం, హారతి, మంత్ర పుష్పం తదితర కార్య క్రమాలు నిర్వహించారు. భక్తులు గణపతి ఆలయంతోపాటు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకొని మొక్కులు చెల్లిం చుకున్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎంఈవో బత్తుల భూమయ్య

**వెల్గటూర్,ప్రభాతవార్త :**



వెల్గటూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలు సౌమితా, శ్రీప్రియలు రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ ట్రైల్స్‌కు అర్హత సాధించినట్లు వెల్గటూర్ మండల ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు సత్యం శుక్రవారం తెలిపారు. సౌమిత 5వ తరగతి, శ్రీప్రియ 4వ తరగతి చదువుతున్నారని ఆయన పేర్కొన్నారు. వీరు మొదట జులై 4న వెల్గటూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఎంపికలలో చక్కని ప్రతిభ కనబరిచి జగిత్యాల జిల్లా స్థాయి ఎంపికలకు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. కాగా జగిత్యాల జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్స్ ఎంపికలు జులై 11న జిల్లా కేంద్రంలో నిర్వహించగా సౌమిత, శ్రీప్రియులు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎంపికలకు అర్హత సాధించారు. ఈ నెల 8న జోన్-2 పరిధిలోని జగిత్యాల జిల్లా విద్యార్థులకు ఎంపికలు జరగనున్నాయి. అక్కడ కూడా చక్కని ప్రతిభ కనబరిచి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో సీటు సాధించాలని ఎంఈవో బతుత్ల భూమయ్య విద్యార్థులను శుక్రవారం అభినందించారు. వీరికి ప్రతినిత్యం ప్రత్యేక శిక్షణను అందిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్యను ప్రత్యేకంగా ఆయన అబినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బత్తుల భూమయ్య, ఎంపిపిఎస్ వెల్గటూర్ ప్రాధానోపాధ్యాయులు గోనె సత్యం, ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన తహశీల్దార్

**ఓదెల, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల దగ్గర పడడంతో నూతనంగా వచ్చిన తహశీల్దార్ బి. యాకయ్య శుక్రవారం మండలంలోని కొమురె గ్రామంలో 163, 164 పోలింగ్ స్టేషన్ లను, ఓదెల మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ ల వద్ద విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్ మొదలగు సౌకర్యాలను పరిశీలించి సౌకర్యాలు లేని దగ్గర ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందికి తహశీల్దార్ బి. యాకయ్య సూచించారు.

## డ్రైనేజీలో ప్లాస్టిక్ కవర్లు, బాటీళ్ళు వేయకూడదు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ సైడ్ గల డ్రైన్ లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వేయకూడదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు వ్యాపారులకు సూచించారు. దుకాణ దారులు అలా వేయడం వల్ల డ్రైన్ పైన సిసి పోయడం వల్ల మున్సిపల్ సిబ్బంది డ్రైన్ లో పడేసినటువంటివి తీయడం ఇబ్బందికరంగా ఉంటుందని షాప్ యజమానులకు ప్లాస్టిక్ సంబంధించిన వస్తువులను డ్రైన్‌లో పడేయకూడదని తెలిపారు. అదే విధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి మహాధర్నాను విజయవంతం చేయండి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నేడు చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్ సుందర్ గురుకుల ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం జగిత్యాల జిల్లాలోని ఆయా గురుకుల పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను సంసిద్ధులను చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కెజి టు పిజి విద్యలో భాగంగా చేపట్టిన గురుకులాలు లోపాయిష్టాంగా మారాయిని తెలిపారు. గురుకులాలు ప్రారంభమై సంవత్సరాలు గడుస్తున్న సొంత భవనాలు నిర్మించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గురుకులాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్యారిటి స్కేల్లతో పాటు తదితర సమస్యలపై విడతల వారీగా చేపడుతున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రాజధానిలో చేపట్టిన మహధర్నాకు గురుకుల ఉపాధ్యాయులు ఆధిక సంఖ్యలో తరలివచ్చి ఆందోళన కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మెట్‌పల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్టల రాజేంధర్, సోమిడి చిన్న అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి నిధుల నుండి ప్రోసిడింగ్ కాపీలు అందజేత

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



ఎంపి అర్వింద్ ధర్మపురి నిధుల నుండి ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో ఎస్టి సంఘ భవన నిర్మాణానికి రూ.3లక్షలు, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి రూ.2.5లక్షల నిధుల, మాల సంఘ భవన నిర్మాణానికి రూ.3లక్షల నిధుల ప్రోసిడింగ్ కాపీలను ఆయా సంఘాల సభ్యులకు బిజెపి మండలాధ్యక్షుడు జకరయ్య ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకుడు సురబి నవీన్‌కుమార్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుఖేందర్‌గౌడ్, నాయకులు బత్తుల శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి సునీత వెంకటేష్, శేఖర్, రమేష్, చిన్నయ్య, సంజీవ్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలు చెంపపెట్టు లాంటివి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



గుజరాత్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరగగా రాహుల్ గాంధీకి విధించిన జైలు శిక్షపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేయడం బిజెపి చెంప పెట్టు లాంటిదని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెండేళ్ళ జైలు శిక్షపై స్టేను విధిస్తూ ఆదేశాలు ఇవ్వడం అనేది విద్వేషంపై ప్రేమ విజయం సాధించినట్లేనని తెలిపారు. బిజెపి నాయకులు ఆది నుండి దేశంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే తరుణంలో ఈ సంఘటన బిజెపికి సరైన గుణపాఠమన్నారు. కుట్రపూరితంగా అనర్హతవేటు వేయించారాని మండిపడ్డారు. అనాధికారిక నివాసాన్ని కూడా ఖాళీ చేయించారాని, ఇవి దుర్మార్గపు చర్యలన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై దేశంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని ఈ నిర్ణయంతో చట్టం , న్యాయంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. బిజెపి కుట్రలను ప్రజలు ఆర్థం చేసుకుంటున్నారాని రాహుల్ గాంధీకి అండగా నిలిచారాని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిజెపి తగిన గుణపాఠం చెబుతారాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముద్దం ప్రశాంత్, కోరె రాజ్‌కుమార్, గని సింగ్, ఎండి అన్వర్‌లు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి తో కలిసి ప్రారంభించారు. లేబర్‌కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి కార్మిక శాఖ ఆధ్వర్యంలో వైద్య, రక్త, షుగర్, బిపి, ఈసీజి లాంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లేబర్ కార్డు కలిగి ఉన్న అనేక మంది కార్మికులు ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశిని రాధ సదానందం, ఎలగందుల స్వరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, సూపర్‌వైజర్లు అరుణ, ఏఎన్‌ఎం వాణిశ్రీ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం

**జగిత్యాల,ప్రభాతవార్త :**



రాహుల్‌గాంధీ సభ్యత్వ రద్దుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంపై కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు.రాహుల్‌గాంధీకి అనుకూలంగా నినాదాలు చేశారు.ప్రశ్నించే వారిని అనగద్రొక్కే కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి మాట్లాడుతూ భారత్‌జోడో యాత్రతో కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు భారత జాతిని ఏకం చేసేందుకు రాహుల్‌గాంధీ యాత్ర చేపడితే యాత్రకు వచ్చిన అపూర్వ స్పందన,ప్రజల్లో రాహుల్‌గాంధీకి పెరుగుతున్న ఆదరణ ఓర్వలేక మోడీ పాలనలో అవినీతిని ప్రశ్నించినందుకు వేటు వేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే,సుప్రీంకోర్టు మోడీ నియంతృత్వ పాలనకు చెంప పెట్టు లాంటి తీర్పు ఇచ్చి,ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించింది.మోడీ పాలనలో అవినీతి,అక్రమాలను నిలదీస్తే అధికారాన్ని అడ్డుగా పెట్టుకొని,ప్రశ్నించే గొంతు అధికారాన్ని అడ్డుగా పెట్టుకొని,ప్రశ్నించే గొంతు అణచి వేస్తున్నారు.రాహుల్‌గాంధీపై బిజెపి కుట్రపూరిత కేసులు పెట్టిందన్నారు.సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కల్లెపల్లి దుర్గయ్య,గుండా మధు,గాజుల రాజేంధర్,మొజొద్దిన్,బీరం రాజేశం,నేహాల్, చాంద్‌పాషా, రమేష్‌రావు, కమటాల శ్రీనివాస్,పుప్పాల అశోక్,అజార్, రజనీకాంత్ ,మొహమ్మద్ హాబీబ్,మారు గంగారెడ్డి,రాధా కిషన్,చిట్ల అంజన్న,సావాన్ తోట నరేష్,రోహిద్,సిరాజ్,ప్రదీప్,జమీల్,భార్గవ్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని సుజిత్‌రావు నివాసంలో ఖుతుబోద్దిన్ మాట్లాడుతూ ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అర్హులైన సుమారు 180మంది జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను ఇప్పించారాని గుర్తుకు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హుజురాబాద్ నియోజకవర్గంలో జర న్లిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయించడం హర్షణీయమన్నారు. ఇదే తరహాలో కోరుట్ల నియోజకవర్గంలో సైతం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నో ఏళ్ళుగా జర్నలిస్టులు పత్రికా రంగంలో ఎనలేని సేవలను అందిస్తున్నారాని గుర్తుకు చేశారు. ఎంతో మంది జర్నలిస్టులకు సైతం సొంత ఇల్లు లేవని, వారందరికి ఇళ్ళ స్థలాలు ఇప్పించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఫిషర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, యూత్ నాయకులు ముద్దం ప్రశాంత్, కోరె రాజ్‌కుమార్, గనిసింగ్, ఎండి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్థంబాలను, ట్రాన్స్‌ఫార్మర్‌లను పరిశీలించిన అధికారులు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిరావుపేట, రేగుంట గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన విద్యుత్ స్థంబాలను, ట్రాన్స్‌ఫార్మర్‌లను విద్యుతాదికారులు ఎస్ఇ జగిత్యాల జి.సత్యనారాయణ, డిఇ మెట్‌పల్లి కె.గంగారాం, ఎడిఇ మల్లాపూర్ కె.శ్రీనివాసరావు, ఎఇ రాఘవపేట కె.శివకుమార్, ఎఇ మల్లాపూర్ కె.వినిత్‌రెడ్డిలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్దరిస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి భారీ వర్షాల కారణంగా విద్యుత్ శాఖకు కోరుట్ల నియోజకవర్గ పరిధిలో మంజూరు చేసిన రూ.2కోట్ల భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. కాగా ఎస్ఇ, డిఇ విద్యుత్ అధికారులు విద్యుత్ పునరుద్దరణ పనులను పర్యవేక్షించారు. వీలైనంత త్వరగా పునరుద్దరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్దరించాలని ఎఇలు, కా ంట్రాక్టర్‌లను ఆదేశించారు.

## వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండలంలోని నడికుడ గ్రామంలో వరి, మొక్కజొన్న, పసుపు, సోయాబిన్ పంటలను వ్యవసాయాధికారి లావణ్య శుక్రవారం పరిశీలించారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్దతుల్లో భాగంగా 20కెజిల యూరియా, 15 కెజిల పోటాష్ వేసుకోవాలని సూచించారు. కత్తెర పురుగు ఉన్నట్లు గమనించినట్లయితే వెంటనే 80మి.లీ కోరంత్రనిలిప్రోల్ 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. సోయబిన్ పంటలో కాండపు ఈగ, పెంకు పురుగు ఆశించే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు 10కెజిల కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరంలో వెదజల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ ఆధికారి అనిల్‌కుమార్, రైతులు భూక్య రవి, పోతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో క్వశ్చన్ హవర్‌లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వైద్యంపై ప్రస్తావన

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యమే మహాభాగ్యం అనే విధంగా రాష్ట్రంలో వైద్యంలో నూతన శకం ఆరంభం అయింది.సూపర్ స్పెషాలిటీ సేవలు పొందాలంటే నిమ్స్ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని,జగిత్యాలలో ఒక సామాన్యుడికి మెరుగైన వైద్యం అందాలంటే కరీంనగర్,వరంగల్ ఎమ్‌జిఎమ్ హైదరాబాద్ వెళ్లే పరిస్థితి ఉండేదని,ప్రతి జిల్లాకి మెడికల్ కాలేజి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కేటాయించడం వల్ల సామాన్యులకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు.

# అన్ని రాజకీయ పార్టీలు బీసీ జపం చేసేవిధంగా కార్యక్రమాలు

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 04, ప్రభాతవార్త ః



భవిష్యత్తులో అన్ని రాజకీయ పార్టీలు బీసీ జపం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తెలిపారు. శుక్రవారం బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీరవేని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మాండ్లు మాట్లాడుతూ బీసీల ప్రాతిపదికన బీసీల వాట బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో, చట్ట సభల్లో వాటా దక్కే విదంగా ఉద్యమిస్తామని తెలిపారు. గోవర్దన్ గౌడ్ ఇటీవల కొందరిపై మాట్లాడిన మాటలపై తాను స్పందించిన క్రమంలో కొంత చర్చ జరిగిందని అయితే కొందరు గౌడ, ముదిరాజ్ మిత్రులు, నాయకులు కూర్చుండి చర్చించుకుందాం అని తెలియజేయడంతో దీనిని వదిలి వేస్తున్నట్లు ప్రకటించారు. బీసీల ఐక్యతను దెబ్బతీసేలా కుతంత్రాలు పన్నుతున్నా దృష్ట్యా తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కొందరు వ్యక్తులు గోవర్దన్ గౌడ్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని పెర్కోన్నారు. జిల్లా కేంద్రంలో బీసీ కులాలకు యాదవ, గౌడ, ముదిరాజ్, మున్నూరుకాపు కులస్తులకు కోట్ల విలువైన ప్రతి కులానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయిండం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవం పెంపొందించేందుకు పాటుపడుతున్న మంత్రి కెటిఆర్‌కు హన్మాండ్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల రవిగౌడ్, కందుకూరి రామగౌడ్, కంచర్ల రాజు, అంజయ్య గౌడ్, నగరాజు గౌడ్, తిరుపతి, సుజిత్, ప్రశాంత్, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.


# అనుమతులు లేకుండా ఓబి పనులు నిర్వహిస్తున్న ప్రైవేటు కంపెని..?

## చోద్యం చూస్తున్న సింగరేణి అధికారులు..!

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**

రామగిరి-ప్రభాతవార్త

ఆర్జీ3 పరిధిలోని ఓసిపి2 లో ఓబీ పనులు నిర్వహిస్తున్న సి5 ఓబీ కాంట్రాక్టర్ గత నాలుగు నెలల నుండి ఓబీ పనులు నిరహిస్తున్నారు. సింగరేణిలో పని చేసే కాంట్రాక్టర్ అతడు టెండర్ లో పాల్గొని టెండర్ వచ్చిన తర్వాత సింగరేణీ కంపెనీతో అగ్రిమెంట్ చేసుకోని పనులు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ సి5 కంపెని నిబంధనలకు విరుద్ధంగా పనులు నిర్వహిస్తున్నారని మంథని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ఏరియా పరిధిలో జనరల్ మేనేజర్ పర్యావేక్షణలో ఒక్కొక్క ఓసీపీకి ఒక్కో ప్రాజెక్టు అధికారి ఉండి అట్టి ప్రాజెక్టును అతని పర్యావేక్షణలో పనులు నిర్వహిస్తు న్నారు. అట్టి ఓబీ పనులకు సంబంధించిన సింగరేణి మరియు ప్రైవేటు కాంట్రాక్టరుకు సంబంధించిన టెండర్ వచ్చిన సమయంలో చేసుకున్న అగ్రిమెంట్ కాపీ సమాచార హక్కు చట్టం కింద ఆర్జీ3 గారిని అడుగగా వారు ఓసీపీ2 మేనేజరుకి పంపించారని మావద్ద సమాచారం లేదని ఓసీపీ2 మేనేజరు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారికి లిఖితపూర్వకంగా లెటర్ రాసి పంపించగా వారు కూడా మాదగ్గర సమాచారం లేదని లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఒకవేళ వారు చేసిన పనిని బిల్లులు తీసుకోవాలంటే ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ వారు కూడా అగ్రిమెంట్ కాపీ లేనిదే ఎలా బిల్లులను పాస్ చేస్తున్నారని ప్రశ్నించారు. అగ్రిమెంట్ లో వారికి వచ్చిన టెండర్ రేటు ఎంత బిల్లులు రికార్డు చేసిన దాని ప్రకారం టెండర్ అగ్రిమెంట్ లో ఉన్న ప్రకారం బిల్లులు చెల్లింపులు చేయాలి కాని సి5 కంపెని విరుద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నదని అన్నారు. ఎందుకంటే మైన్స్ అథారిటీ మరియు ప్రాజెక్టు అధికారి మరియు జనరల్ మేనేజర్ వారి వద్ద నుండి సమాచారం హక్కు చట్టం కింద అడిగిన దానికి రిప్లై ఇచ్చిన దాన్ని బట్టి తెలుస్తుందన్నారు. కాబట్టి ఇప్పటికైనా సింగరేణి ఉన్నత అధికారులు ఈ విషయంపై స్పందించాలని తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు.



# ఐసిడిఎస్ ఆద్వర్యంలో గర్బిణీలకు శ్రీమంతం

కమాన్‌పూర్-ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆద్వర్యంలో తల్లిపాల వారొత్స వాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా గర్భిణీలకు సాంప్రదాయ పద్దతిలో శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన ఐసిడిఎస్ జిల్లా అధికారి రావూఫ్ ఖాన్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టమైనదన్నారు. పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని గర్బిణీలు, తల్లులు తీసుకోవాలని కోరారు. తల్లిపాల వారొత్సవాల నిర్వాహణ ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీ.డీ.పీ.ఓ పద్మశ్రీ, ఎంపిడిఓ విజయ్ కుమార్, ఎంపిఓ శేషయ్య సూరి, కేవికే శాస్త్రవేత్త నవ్య, సూపర్‌వైజర్స్, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, గర్బిణీలు, కిషోరబాలికలు పాల్గొన్నారు.

# మండల స్థాయి సమావేశం విజయవంతం చేయండి

రామగిరి-ప్రభాతవార్త



ఈ నెల 6వ తేదీ ఆదివారం రోజున ఉదయం 11గంటలకు పన్నూరు లోని సత్య ఏసి ఫంక్షన్ హాల్ లో రామగిరి మండలం కాంగ్రేస్ పార్టీ మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మంథని బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా శ్రీపాథ ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు హాజరుకానున్నారని కావున మండలంలోని వివిధ విభాగాలకు చెందిన కంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కోరారు.

# అలుగునూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా కార్పోరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగు నూర్‌లోని కాకా తీయ కాలనీలో గల అంగన్వాడీ సెంటర్‌లో తల్లి పాల వారో త్సవాలను అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం నిర్వహిం చారు. కార్యక్రమంలో కార్పోరేటర్ సల్ల శారద రవిందర్ పాల్గొని చిన్నా రులకు అన్నప్రాసన చేశారు. అంగన్వాడీ టీచర్ లత తదితరులు పాల్గోన్నారు.

# 35శాతం వాటా ఈ నెలాఖరులోగా చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింరగేణి కార్మికులకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో 35శాతం వాటా ఈ నెలాఖ రులోగా చెల్లించాలని ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కన్వీనర్ ఆరెల్లి పోషం, బ్రాంచి ఆర్గనై జింగ్ కార్యదర్శి గండి ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. గురువారం రాత్రి ఎఐటియుసి కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 2022-23 ఆర్థిక సంవత్సరం ముగిసి నాలుగు నెలలు గడిచినా యాజమాన్యం కార్మికులకు లాభాల్లో వాటా ఇంత వరకు చెల్లించలేదని ఆరోపించారు. దీనిపై కోల్‌బెల్ట్ శాసన సభ్యులు సిఎంపై ఒత్తిడి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మాదన మహేష్, దొంత సాయన్న, పెద్దెల్లి శంకర్, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు, మోరే సమ్మయ్య, సిరిసిల్ల మల్లేష్ తదితరులున్నారు.




# సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా బాద్యతలు చేపట్టిన మహమ్మద్ హయాజ్

సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 04, ప్రభాతవార్త ః



సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా మహమ్మద్ హయాజ్ బాద్యతలు చేపట్టారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌గా మహమ్మద్ హయాజ్ బాద్యతలు స్వీకరించారు. కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా పని చేసిన మహమ్మద్ హయాజ్‌కు గ్రేడ్ 1 కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ సిరిసిల్లకు బదిలీ అయ్యారు. ఇక్కడ ఇప్పటి వరకు పని చేసిన సమ్మయ్యను వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కార్యదర్శిగా నియమించిన సంగతి తెలిసిందే. కమిషనర్‌గా బాద్యతలు చేపట్టిన కమిషనర్ మహమ్మద్ హయాజ్‌కు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా నాగుల మల్లయ్య సార్మక పురస్కార ప్రధానోత్సవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



నాగుల మల్లయ్య సార్మక పురస్కారం శుక్రవారం నాగుల సత్యనారయణ అ ధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిలుగా టిపిటిపి డిసి చైర్మన్ ప్రవిణ్, మున్సి పల్ చైర్మన్ జిందం కళ హజరయ్యరు. సిరిసిల్లలో అనేక సామాజిక కార్య క్రమాల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా విశేష సేవలు అందిస్తూ పేదల కోసం ఆర్థిక సహాయ కార్యక్రమాలు నాటకాలు ప్రోత్సహిస్తు వివిధ రంగాల కళాకారులను ప్రోత్సహించేలా పురస్కారాలను ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు. 36వ సంస్మరణ కార్యక్రమంలో నాగుల మల్లయ్య అవార్డుల ప్రధాన కార్యక్రమం ముఖ్య అతిథిలుగా పాల్గొనడం సంతోషకరం అన్నారు. వారిని తండ్రిని స్మరించుకుంటు కళాకారులను సన్మానించుకొవడం గొప్ప విషయం అన్నారు. జ్ఞాపకార్థం 140 పైగా వివిధ రంగాలలో ప్రముఖలకు నాగుల మల్లయ్య స్మారక అవార్డు అందజేయడం జరిగిందన్నారు. మరిన్ని అవార్డులు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పి మురళిదర్, సుకుమార్‌లకు అవార్డులు అందజే శారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరలు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవానికి పెద్ద ఎత్తున తరలిరావాలి

సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 04, ప్రభాతవార్త ః



ఈ నెల 7న హైద రాబాద్‌లో నిర్వహిం చనున్న జాతీయ చేనేత దినోత్సవ కార్య క్రమానికి పెద్ద ఎత్తున తరలి రావా లని పవర్‌లూం, టెక్స్ టైల్స్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7 సోమవారం హైదరాబాద్‌లో జాతీయ చేనేత దినోత్సవంను రాష్ట్ర స్థాయిలో భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు మరమగ్గాల యజమానులు, కార్మికులకు సంబందించిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పథకాల గూర్చి ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్క్ యజమానులు, కార్మికులు హజరు కావాలని కోరారు. జాతీయ చేనేత దినోవత్సవ కార్యక్రమానికి పార్క్‌లోని యజమానులు హజరు అవుతారని టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ అద్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రాంతీయ ఉప సంచాలకులు వి అశోక్‌రావు, పార్క్‌లోని యజమానులు తెలిపారు.

# మల్యాలకు తహశీల్దార్.... నయాబ్ తహశీల్దార్ కావలెను

**- బదిలీ చేసి భర్తీ చేయని వైనం - ఇక్కట్లు పడుతున్న ధరణి రిజిస్ట్రేషన్ దారులు**
**- అత్యంత కీలక పోస్టుల భర్తీపై జాప్యమేలా..?**



**మల్యాల, ప్రభాత వార్త:** తహశీల్దార్ కార్యాలయానికి గుండెలాంటి తహశీల్దార్, మరో కీలకమైన నయాబ్ తహశీల్దార్ లేక మల్యాల తహశీల్దార్ కార్యాలయం వెలవెలబోతుంది. దీంతో గత మూడు రోజులుగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి రిజిస్ట్రేషన్ కు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. ఎన్నికల సందర్భంగా ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ లను భారీ ఎత్తున ప్రభుత్వం బదిలీ చేసింది. ఇందులో జగిత్యాల జిల్లాలోని మల్యాల తహశీల్దార్ కూడా బదిలీ అయ్యారు. ఇంత వరకు బాగానే ఉన్నా అసలు కథ ఏమిటంటే... ఇప్పటికే ఇక్కడ నయాబ్ తహశీల్దార్ ను కూడా గత 20 రోజుల క్రితం ఎన్నికల నిర్వహణకు బదిలీ చేశారు. ఆస్థానంలో కూడా వచ్చిన అధికారి విధుల చేరిన రోజే ఎన్నికల డ్యూటిలో భాగంగా డిప్యూటేషన్ పై వెళ్లారు. దీంతో మల్యాల తహశీల్దార్ కార్యాలయంలో ఆ పోస్టు ఖాళీ ఉండగా తాజాగా ఇక్కడి తహశీల్దార్ బదిలీ చేశారు. అయితే విచిత్రం ఏమిటంటే.... అన్ని మండలాలలో బదిలీలు, పోస్టింగులు ఇచ్చినప్పటికి మల్యాల కు మాత్రం ఎవరిని కేటాయించకపోవడం దీంతో ఆ స్థానంలో ఇంత వరకు భర్తీ చేయకపోవడం విశేషం..దీంతో గత 3 రోజులుగా ధరణి స్లాట్ బుక్ చేసుకున్న



రైతులు తీరా కార్యాలయానికి వస్తే తహశీల్దార్ లేకపోవడం వల్ల ఆఫీస్ ముందు పడి కాపులు కాస్తున్నారు. తహశీల్దార్ ను భర్తీ చేయకపోవడం వల్ల ధరణి రిజిస్ట్రేషన్ కార్యకలాపాలకు తీవ్ర విఘాతం ఏర్పడుతుంది. మల్యాలకు ఎవరిని పోస్టింగ్ ఇవ్వకుండా జాప్యం చేయడం వెనుక మతలబు ఏమిటో తెలియని పరిస్థితి నెలకొంది. ధరణి రిజిస్ట్రేషన్ లకు వస్తున్న ఎందరో రైతులు ఆఫీస్ చుట్టూ తిరుగుతుండగా ఇక్కడ అవస్థలను అధికారులకు సిబ్బంది తెలపడంతో తాత్కాలికంగా పక్క మండలమైన పెగడపల్లి నయాబ్ తహశీల్దార్ కి ధరణి రిజిస్ట్రేషన్ లకు మాత్రమే అథారిటీ ఇచ్చి వినియోగిస్తున్నారు. దీనివల్ల ఆ సార్ ఎప్పుడు వస్తారోనని గంటలు, రోజుల తరబడి ధరణి కోసం పడికాపులు కాస్తున్నట్లు పలువురు రైతులు వాపోయారు. ఇకపోతే నయాబ్ తహశీల్దార్ పోస్టులో జాయినింగ్ అయిన రోజే ఎలక్షన్ విధులపై సదరు అధికారి వెళ్ళడంతో పహాని నకళ్ళు, ఆర్‌టిఐ, సివిల్ సప్లై సదరు అధికారి వెళ్ళడంతో నోచుకోవడం లేదు. మల్యాలకు తహశీల్దార్, నయాబ్ తహశీల్దార్ లేక కింది స్థాయి ఉద్యోగులకు సైతం భారం పడి సతమతమవుతున్నారు. విద్యార్థులు, రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఇప్పటికైనా గుర్తించి మల్యాలకు వెంటనే తహశీల్దార్, నయాబ్ తహశీల్దార్ పోస్టులను భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం ఇంకెన్నడు..?

**- సింగరేణితో మాట్లాడి సిమెంట్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు ప్రయత్నాలు**
**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

**పాలకుర్తి, ప్రభాతవార్త:** మాంచెస్టర్ ఆఫ్ ఇండియా పిలువబడుతున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఈఎస్ఐ ఆసుపత్రి లేకపోవడం మూలంగా అర్హులకు సరైన వైద్యం అందడం లేదని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జనక్ ప్రసాద్ అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఈఎస్ఐ ఆసుపత్రికి నిధులు మంజూరు చేసి రోజులు గడుస్తున్న ఆసుపత్రి నిర్మాణం ఇంకా కొలిక్కి రాలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని చూపించకపోవడం వల్ల ఆసుపత్రి నిర్మాణంలో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత కార్మికులు ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం ఇంకెన్నడని ప్రశ్నిస్తున్నారని జనక్ ప్రసాద్ అన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి సేవల కోసం హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుందని, దీని వల్ల అసౌకర్యం, ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పాలకులు ఈవిషయంలో ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. దీనిపై త్వరలోనే తాము ఐఎన్‌టియుసి పక్షాన ఢిల్లీలో ధర్నా నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం అన్ని విధాలుగా వనరులకు నిలువైన క్షేత్రమని అన్నారు. అయినప్పటికీ నిరుద్యోగ సమస్య ఈ రెండు మండలాల్లో ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఉన్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా తాము సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సిమెంట్ పరిశ్రమలను ఏర్పాటు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తామని జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలు ఇస్తూ మళ్లీ ఎన్నికల్లో పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నం చేస్తుందని జనక్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకు ముందు ప్రసంగించిన కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్ట్ యూనియన్




అధ్యక్షుడు, జిడినగర్ సర్పంచ్ సూర సమ్మయ్య మాట్లాడుతూ లక్షలాది రూపాయలను ఈఎస్ఐకి ఇక్కడున్నటువంటి కార్మికులు, యాజమాన్యాలు కంట్రిబ్యూషన్ చెల్లిస్తున్నాయని, అయినప్పటికీ కార్మికులకు సరైన సేవలు అందడం లేదని ఆయన అన్నారు. వేలాది మంది ఇటు పాలకుర్తి మండలంలో గానీ, అంతర్గాంలో గానీ, మరిన్ని చిన్న చితక పరిశ్రమల్లో పని చేస్తున్నారని, వారందరికీ కూడా ఈఎస్ఐ సేవలు అందని ద్రాక్షగా ఉన్నాయని సూర సమ్మయ్య ఆరోపించారు. కేశోరాం యాజమాన్యం నుంచే లక్షలాది రూపాయలను ఈఎస్ఐకి చెల్లిస్తున్నామని, ఇదే కోణంలో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్ వంటి పరిశ్రమలు ఈఎస్ఐకి కాంట్రిబ్యూషన్ చెల్లిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మంజూరైన వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని తక్షణం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, ఈ విషయాన్ని ఎఐసిసి నాయకులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు దృష్టికి కూడా తీసుకెళ్తామని, అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరడం జరిగిందని సూర సమ్మయ్య అన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు, జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్, నర్సింహ రెడ్డి, ధర్మపురి, వికాస్ కుమార్ యాదవ్, అల్లావుద్దీన్, లక్ష్మిపతి గౌడ్, వికాస్ కుమార్, తలారీ శంకర్, శ్రీరాగని రాజేశం, కాల్వ అంజయ్య యాదవ్, దేవి భూమయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

**- ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకన్న**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికుల మాదిరిగా రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న 2.25లక్షల మంది కాంట్రాక్టు కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలనని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని గాంధీనగర్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, లేకపోతే 73 రకాల జీవోలను అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచారని, ఈ జీవోలను తక్షణహే సవరణ చేసి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, ఎం.దుర్గయ్య, నేరెళ్ల రాజేందర్, తిప్పని రాంకీ, రాజు, శ్రీకాంత్, నవీన్ తదితరులున్నారు.



# గురుకుల పాఠశాలల్లో దళిత విద్యార్థులకు సీట్లు పెంచాలి

**- అసెంబ్లీ సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** దేశంలో ఎక్కడాలేని విధంగా నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో మెరుగైన విద్యను అందించాలనే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని రాష్ట్రసాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యేడా. రసమయి బాలకిషన్ శుక్రవారం అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించారు. గురుకుల పాఠశాలలో సీట్లు సరిపోవడం లేదని,ప్రభుత్వం సీట్ల సంఖ్య పెంచడంతో పాటు గురుకుల సీటు కోసం దరఖాస్తులు చేసుకున్న దళిత విద్యార్థులకు తప్పకుండా సీటు ఇవ్వాలని ఆయన సభ దృష్టికి తీసుకవెళ్లారు. గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు చాలా మంది మెడికల్ కళాశాలల్లో,ఐఐటీలో సీట్లు సాదించి అమెరికా వంటి ఉన్నత దేశాలకు వెళ్తున్నారని,గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సభలో అన్నారు.

# కాలేశ్వరం బ్యాక్‌వాటర్‌తో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**- ఎమ్మెల్యే శ్రీదర్ బాబు**



**మంథని-ప్రభాతవార్త:** గత సంవత్సరం 2022లో మంథని పట్టణంలోని అంబేద్కర్ నగర్, లైన్‌గడ్డ, మర్రివాడ, శ్రీపాద కాలనీ, వాగుగడ్డ, బోయిన్ పేట, మసీద్ వాడ లో బొక్కల వాగు ద్వారా వరద నీరు వచ్చి అనేక ఇళ్ళల్లో నీరు చేరి పెద్దఎత్తున నష్టం జరిగిందని ఎమ్మెల్యే శ్రీదర్ బాబు అన్నారు.ఈ సంధర్భంగా అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని వారు మాట్లాడుతూ మంథని పట్టణంలో మొత్తం వాణిజ్యం, వ్యాపారం చేస్తున్న ప్రతి షాప్స్ లోకి నీరు చేరి షాప్‌ల యజమానులు చాలా నష్టపోయారన్నారు. కొన్ని గ్రామాల్లోని కొద్ది మందికి మాత్రమే 10వేలు నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని,నష్ట పోయిన ఆయా మండలాల్లోని ప్రతి కుటుంబానికి 10వేలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మద్యం దుకాణాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**- ఈనెల 4 నుండి 18 వరకు దరఖాస్తుకు అవకాశం - ఎక్సైజ్ సూపరిండెంట్ పి.శ్రీధర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రొబిషనల్ ఎక్సైజ్ స్టేషన్ (ధరూర్ క్యాంపు)యందు,కమిషనర్,ప్రోహిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం హైదరాబాద్ నందు ఈ నెల 4 నుండి మద్యం దుకాణాలకు ధరఖాస్తులు స్వీకరించబడునని ఎక్సైజ్ సూపరిండెంటెండ్ పి.శ్రీధర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలో మొత్తం (ఎ4) 71 మద్యం దుకాణాలు గౌడ కులస్తులకు 14 ఎస్సీలకు,08 టై జనరల్ క్యాటగిరి వారికి 49 కేటాయించారు.శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో జిల్లాలో మద్యం దుకాణాల డ్రా పద్ధతి ద్వారా కేటాయింపు విషయంపై ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి పి.శ్రీధర్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా ఆయనమ మాట్లాడుతూ ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లాలో 71(ఎ4) మద్యం దుకాణాలు చేయడం జరిగిందని,మద్యం దుకాణాల కొరకు దరఖాస్తుదారులు 04.08.2023 నుండి 18.08.2023 సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వ సెలవులు మినహా మిగితా రోజులలో దరఖాస్తులు స్వీకరించబడతాయని ఆయన చెప్పారు.ధరఖాస్తు రుసుము డిస్ట్రిక్ ఎక్సైజ్ ఆఫీసర్ జగిత్యాల పేరున డిమాండ్ డ్రాఫ్ట్ చలానా రూపంలో 2 లక్షలు చెల్లించాలని,ధరఖాస్తులు చెల్లించిన 2 లక్షలు తిరిగి చెల్లించడం జరగదని పేర్కొన్నారు.జగిత్యాలలో ఎస్సీ కేటగిరికి 03 మద్యం షాపులు,గౌడ కులస్తులకు 10,జనరల్ కేటగిరిలో 19,మొత్తం 32 మద్యం షాపులు కేటాయించడం జరిగిందని అదేవిధంగా ధర్మపురి పట్టణంలో 01 మద్యం దుకాణాలు కేటాయించగా,గౌడ కులస్తులకు 02,జనరల్ కేటగిరిలో 11,మొత్తంగా 14 దుకాణాలు కేటాయించడం జరిగింది.మెట్‌పల్లిలో ఎస్సీలకు 04,గౌడ కులస్తులకు 02,జనరల్ కేటగిరిలో 19 మొత్తం 25 దుకాణాలు కేటాయించబడ్డాయని అన్నారు.రిజర్వ్ చేయబడిన దుకాణాలు వివరాలు గురించి ఆయన మాట్లాడుతూ జగిత్యాలలో ఎస్సీలకు షాప్ నెంబర్స్ 008,022,031 ఉండగా,గౌడ కులస్తులకు 003, 005, 007, 009, 010, 012, 015, 027, 030, 032 రిజర్వ్ చేయబడ్డాయని,ధర్మపురి పట్టణంలో ఎస్సీలకు షాప్‌నెంబర్ 45,గౌడ కులస్తులకు 035,040 మద్యం దుకాణాలు రిజర్వ్ చేయగా అలాగే మెట్‌పల్లి ఎస్సీలకు రిజర్వ్ చేయబడిన దుకాణాల గురించి వివరిస్తూ 048,050,053,066 గౌడ కులస్తులకు 054,062 ఉన్నాయన్నారు.ధర్మపురి పట్టణంకు సంబంధించి 33 టు 46 కౌంటర్ నెంబర్ (3)లో ఉంటాయని మెట్‌పల్లికి సంబంధించి 47 టు 71 కౌంటర్ నెంబర్ (04)లో వివరాలు ఉంటాయన్నారు.లాటరీ ద్వారా మద్యం దుకాణాల కేటాయింపుపై ఆయన వివరిస్తూ ఈనెల 21.08.2023 రోజున జగిత్యాల జిల్లా విరూపాక్షి గార్డెన్స్ కరీంనగర్ రోడ్డు జగిత్యాల యందు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆధ్వర్యంలో ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఎ4 (71) మద్యం దుకాణాలకు డ్రా పద్ధతి ద్వారా కేటాయించడం జరుగుతుందని చెప్పారు.ప్రభుత్వ సెలవు దినములు ఈనెల 06,13,15 ఈ మూడు రోజులు మినహా 04.08.2023 నుండి 18.08.2023 వరకు దరఖాస్తులు పైన తెలిపిన కౌంటర్ వారీగా తీసుకోబడతాయని చెప్పారు.

# 55వ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించిన మేయర్, కమీషనర్

**- పలు నిర్మాణలకు భూమి పూజ**

**- వివిధ గ్రాంట్ల నిధులతో కరీంనగర్ నగరం చాలా అభివృద్ధి చేందింది**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** వివిధ రకాల గ్రాంట్ల నిధులతో పెద్ద ఎత్తున చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో కరీంనగర్ నగరం చాలా గొప్పగా అభివృద్ధి చెందిందని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 55వ డివిజన్ మంకమ్మతోటలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, కమీషనర్ సేవా ఇస్లావత్ పర్యటించారు. నగరపాలక సంస్థకు చెందిన 20 లక్షల నిధులతో స్థానిక కార్పొరేటర్ పెద్దపల్లి జితేంధర్‌తో కలిసి ఎస్‌డబ్ల్యూజీ డ్రైనేజీ, ప్యాచ్ వర్క్స్ పనులకు భూమీ పూజ చేసి పనులను ప్రారంభించారు. చేపట్టిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ.. మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్‌కుమార్‌ల చొరవతో నగరంలో ఎక్కడ చూసిన పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. నగరపాలక సంస్థకు చెందిన వివిధ గ్రాంట్ల నిధులో, స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని స్పష్టం చేశారు. గతంలో కరీంనగర్ చిన్న పట్టణం నుండి పెద్ద నగరంగా మార్పు చెందిందని తెలిపారు. గతంలోనే వివిధ గ్రాంట్ల నిధులతో చేపట్టిన పనుల్లో కొన్ని పూర్తి చేయగా మరి కొన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. వాటిని కూడా త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా నగరంలో ఎక్కడైతే మిగిలిపోయిన పనులు ఉన్నాయో అక్కడ పనులు చేసేందుకు ముఖ్యమంత్రి హామీకి చెందిన 132 కోట్ల నిధులతో టెండర్లు పూర్తి చేశామని తెలిపారు. 132 కోట్లకు సంబంధించిన అభివృద్ధి పనులను కూడా డివిజన్ వారిగా త్వరలోనే ప్రారంభం చేస్తామని స్పష్టం చేశారు. నగరంలో ప్రజల నుండి విజ్ఞప్తులతో పాటు కార్పొరేటర్లు మా దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిగణలోకి తీస్కొని ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేపట్టి నగరాన్ని గొప్ప నగరంగా మార్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దపల్లి రవీంధర్, మల్లిఖార్జున్ రాజేంధర్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ఏఈ నిఖిత, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థలలో పారమిత ఫిలాంత్రపిక్ ట్రస్ట్ ఆవిష్కరణ





**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు తన జన్మదినం సందర్భంగా పారమిత ఫిలాంత్రపిక్ ట్రస్ట్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. డాక్టర్ ఈ.ప్రసాదరావు జన్మదినాన్ని పారమిత విద్యాసంస్థలలో, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని ప్రసాదరావుకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ శత్రువులను కూడా మిత్రులుగా భావించే తత్వాన్ని, ఓటమిని అంగీకరించ పోయే తత్వాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. జిల్లా, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా కష్టాలలో, ఆపదలో ఉన్న ప్రజానీకానికి చేయూతను అందించడానికి ఫిలాంత్ర పిక్ ట్రస్ట్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి, ట్రస్ట్‌కు తనవంతుగా రూ.లక్ష విరాళంగా ప్రకటించారు. పారమిత పూర్వ విద్యార్థులు కూడా ఈ ట్రస్ట్‌లో భాగస్వామ్యం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రాకేశ్, రశ్మిత, వినోదరావు, యువిఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** జాన్సన్ గ్లోబల్ హై స్కూల్‌లో నిర్వహిస్తున్నటువంటి ఎన్నికల ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు ఓటు హక్కు వినియోగించడం ఎలా అనే దానిపై, విద్యార్థుల హక్కు తెలియజేయుటకై ఎన్నికలు పాఠశాలలో నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఓటే నా జన్మ హక్కు అనే నినాదాన్ని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తు చేసుకుంటూ సంతోషంగా పిల్లలు తమ ఓటు హక్కును బాధ్యతగా ఉపయోగించుకున్నారు. దీనిలో భాగంగా ప్రతి విద్యార్థులకు దాని యొక్క ప్రాముఖ్యతను తెలియజేయుటకై పాటవాల యాజమాన్యం ప్రతి విద్యార్థిఇ విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకోవాలని యాజమాన్యం సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాఠశాల డైరెక్టర్స్ మహిపాల్, వరప్రసాద్, హరికృష్ణ, సంతోష్‌రెడ్డి, రామిరెడ్డి హాజరై ప్రతి విద్యార్థికి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాడు జయప్రకాష్ కార్యక్రమంలో పలు సూచనలు,ఓటు యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# భగవతిలో డ్రాయింగ్, కలరింగ్ పోటీలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** భగవతి ఉన్నత పాఠశాలలో శుక్రవారం డ్రాయింగ్, కలరింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1,2వ తరగతులకు కలరింగ్, 3,4,5వ తరగతులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమదైన శైలిలో రకరకాల చిత్రాలను అత్యద్భుతంగా చిత్రించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రమణరావు విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులకు చదువొక్కటే లోకం కాకుండా ఇలాంటి పోటీల వల్ల వారిలో ఉన్న మరో ప్రతిభకు నాంది పలకటం అని, నేటి విద్యార్థులే రేపటి విజేతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## రాజన్నను దర్శించుకున్న విటిడిఎ కార్యదర్శి సమ్మయ్య



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కార్యదర్శి సమ్మయ్య శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు శాలువా కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్, రాజేష్ ఈఈ, డిఈ శేఖర్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం



**మానకొండూర్, ప్రభాతవార్త:** మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నతపాఠశాల విద్యార్థులకు మానకొండూర్ గ్రామానికి చెందిన జేరిపోతుల సునీల్ శుక్రవారం అన్నదానం కార్యక్రమంలో నిర్వహించారు. ఇదే పాఠశాలలో శకుంతల సబార్డినేటర్‌గా ఇటీవల పదవీ విరమణ పొందారు. శకుంతల పదవి విరమణ పొందిన సందర్భంగా వారి కుమారుడు జేరిపోతుల సునీల్ పాఠశాలలోని 70మంది విద్యార్థులకు మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని సునీల్ తెలిపారు. విద్యార్థులకు అన్నదానం చేపట్టిన సునీల్‌ను పలువురు అభినందించారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో అగ్నిమాపక ప్రదర్శన

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు అగ్నిప్రమాద నివారణపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శన నిర్వహించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఆందోళన చెందవద్దని, ధైర్యంగా, చాకచక్యంగా ఎదుర్కొవాలని తెలిపారు. ఇంట్లో వంటచేసేటప్పుడు మహిళలు చాలా జాగ్రత్త వహించాలని అంతేకాకుండా ఇంటినుండి వేరే ప్రాంతానికి వెళ్లినప్పుడు గ్యాస్ సిలిండర్ తప్పకుండా రెగ్యులేటర్‌ను ఆపేయ్యాలని సూచించారు. ఎలాంటి అగ్నిమాపక ప్రమాదాలు జరిగిన వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు, అగ్నిమాపక కేంద్రం ఎస్ఎఫ్ఓ బి.భూదయ్య, లీడింగ్ ఫైర్ మన్ బి.గోపాల్‌రెడ్డి, డిఓఎఫ్ సిహెచ్.మధు, బి.సంతోష్, అధ్యాపకులు శరత్, శ్రీధర్, కరుణ, రమేష్, శ్రీనివాస్, లలిత, మంజుల, నిరోషా, సురేష్, శైలజ, రుద్రవరం తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.



# వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
రాష్ట్రంలో ఇటీవల వారం పది రోజుల పాటు కురిసిన భారీ వర్షాల మూలంగా నష్టపోయిన బాధిత ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. వరద బాధితుల సహాయార్థం జమ్మికుంట పట్టణంలో సిపిఎం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.... భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అధిక వర్షాలు పడడం మూలంగా గ్రామాల్లో నీరు చేరి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నీటి ప్రవాహంతో కట్టుకున్న బట్టలు తప్ప ఇంకేం మిగలలేని నిస్సహాయ స్థితిలో కొన్ని గ్రామాల ప్రజలు మిగిలిపోయారని వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవడం కోసం విరాళాలు సేకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్రాల్లో మాత్రమే నష్టపరిహారం వెంటనే ఇస్తుందని తాము అధికారం లేని రాష్ట్రాల్లో కన్నెత్తి చూడడం లేదని భారత దేశంలో తెలంగాణ కూడా అంతర్భాగమేనని ఇప్పటికైనా కేంద్రం గుర్తించి నష్టం అంచనాలు వేసి వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



సహృదయంతో వరద బాధితులను ఆదుకోవడం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటి సభ్యులు దండిగారి సతీష్, తిప్పరబోయిన శ్రీకాంత్, నాయకులు కన్నం సదానందం, దాసరి మొగిళి, రావుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండలం ముత్యంపేటలో వీధి కుక్కలు దాడి చేసిన సంఘటనలో 20 గొర్రెలు మృతి చెందగా, మరో 15 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డ సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని మొగుళ్ళ కొమురయ్య కు చెందిన గొర్రెల మంద పై గురువారం అర్ధరాత్రి ఒక్కసారిగా వీధి కుక్కలు చొరబడి వాటిపై దాడికి పాల్పడ్డాయి. ఈ సంఘటనలో 20 గొర్రెలు మృతి చెందగా వీటి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని, మిగిలిన గాయపడ్డ గొర్రెలు కూడా ప్రమాదకర పరిస్థితిలో ఉన్నట్లు కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తనను ప్రభుత్వం ఆదుకోవాని ఈ సందర్భంగా కోరారు.

## తల్లిపాలపై తల్లిదండ్రులుప్రోత్సాహించాలి

**మల్యాల, ప్రభాత వార్త:**



తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మల్యాల మండలం మ్యాడంపల్లి లో శుక్రవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గాజుల పవిత్ర స్థానిక అంగన్‌వాడీ టీచర్లతో కలిసి గృహ సందర్శనతో పాటు కేంద్రంలో తల్లులకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఉద్యోగులైన తల్లిదండ్రులు తమ పిల్లలకు తల్లిపాలను కొనసాగించేందుకు ప్రోత్సహించాలని సూచించారు. ఏడు నెలల శిశువు నుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అనిత, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, కవిత, విజయ, వైద్య సిబ్బంది, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

## కారును దగ్ధం చేసిన దుండగులు

**సైదాపూర్, ప్రభాత వార్త:**
బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి తన ఇంటి నివాసం వద్ద కారును పార్క్ చేసి ఉంచగా గురువారం అర్ధరాత్రి 11.30 సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కారుకు నిప్పంటించారు. కారు టైర్ పేలిన శబ్దం విని బయటికి వచ్చిన లక్ష్మారెడ్డి చుట్టుపక్కల ప్రజలు మంటల్లో కాలుతున్న కారును నీటితో ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి మంటలు అదుపులోకి రాకపోవడంతో కారు పూర్తిగా దగ్ధం అయ్యింది. బిజెపి శ్రేణులతో కలిసి స్థానికంగా ఉన్న సైదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన బిజెపి నాయకులు

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలానికి నూతనంగా వచ్చిన తహశీల్దార్ బి. యాకయ్య ను మర్యాదపూర్వకంగా బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి తహశీల్దార్ యాకయ్య కు శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శనిగరపు రమేష్, నాయకులు కొత్త వెంకట రెడ్డి, స్వామి, శనిగరపు శంకర్ పాల్గొన్నారు.

## గణిత సామర్థ్యాలను పెంపొందించేందుకు తొలిమెట్టు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలో అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు బోధిస్తున్న ఉపాధ్యాయులకు గణిత సామర్థ్యాల సాధన కోరకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల జమ్మికుంట నందు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడవు శ్రీనివాస్ మాట్లాడుతూ.... విద్యార్థుల్లో గుణాత్మకత లాంటిదని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అభ్యాస దీపికలు, ఉపాధ్యాయులకు బోధన అభ్యసన ప్రణాళికలు అందిస్తుందని తెలియజేశారు. మండల నోడల్ అధికారి వీర సమ్మయ్య మాట్లాడుతూ.... గణిత బోధన అభ్యసన ప్రక్రియల పట్ల గణితాన్ని బోధించే ప్రతి ఉపాధ్యాయుడు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం మాట్లాడుతూ.... విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు సూక్ష్మ సామర్థ్యాల పట్ల అవగాహన మరింత పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు తాళ్ళ తిరుపతి, శ్యాం కుమార్, సిఆర్‌పి సురేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో అవార్డు సాధించిన "శ్రీచైతన్య విద్యార్థులు"

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
అంతర్జాతీయ స్థాయిలో నాసా ఆధ్వర్యంలో ఇటీవల తయారుచేసి నిర్వహించిన అంతర్జాతీయ వివిధ రకాల ప్రాజెక్టుల సేకరణలో భాగంగా తిమ్మాపూర్ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈపోటీల్లో స్పేస్‌ప్రాజెక్టును తయారుచేసి విద్యార్థులుఆ పాన్లో నాసా వారికి పంపించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రవిందర్ రెడ్డి తెలిపారు.ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రాజెక్టును అంతరిక్షంలో వాతావరణం ఎలా ఉంటుంది అక్కడ పరిస్థితుల గురించి పరిశోధన ప్రాజెక్టును విద్యార్థులు తయారు చేయగా ఈ ప్రాజెక్టును నాసా వారు స్వీకరించి జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి,ప్రశంసా పత్రాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య,డీజీఎం లక్ష్మణ్‌రావు,రీజినల్ ఇంచార్జీ రాజు,కో ఆర్డినేటర్ ప్రవీణ్,డీన్ విజయ్ కృష్ణ,నాసా ఇన్‌చార్జీ కృష్ణ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



శంకరపట్నం మండలం తహశీల్దార్ గా సరిగొమ్ముల సమ్మయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటి తహశీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో తహశీల్దార్ సమ్మయ్య కు స్వాగతం పలికి పూలబోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు లక్ష్మారెడ్డి, అరుణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీలత, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన ఏసిపి

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఏసిపి ఎడ్ల మహేష్ కు ఎస్ఐ శ్రీధర్, పోలీస్ సిబ్బంది మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోజువారి కేసుల నమోదు రికార్డులను పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం గ్రామాలలో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించాలని పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సిఐ జగదీష్, ఎస్ఐ శ్రీధర్, ఏఎస్ఐలు లక్ష్మిరాజం, రియాజ్, వీరితో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

**మల్యాల, ప్రభాత వార్త:**



ప్రతి కుటుంబంలో పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దానికి తోడుగా సులభంగా జీర్ణమయ్యే ఆకుకూరలు పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల తల్లులు, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం చెందుతారని మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల - సుదర్శన్ అన్నారు. శుక్రవారం మల్యాల పంచాయతీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ.... డబ్బాపాల వల్ల నష్టాలేనని, పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం తోడుగా గర్భిణీలు, తల్లులు పెరటి తోటలో ఆకుకూరలు పెంచి స్వచ్ఛమైన శాఖాహారం తీసుకోవాలని అన్నారు. అనంతరం పలువురు చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శన్, అంగన్ వాడీ సూపర్‌వైజర్ రాజశ్రీ, టీచర్లు శిరీష, ఇందిర, సరస్వతి, కౌసల్య, సబిత, పద్మ, స్వప్న, సుజాత, రాణి తో పాటు వైద్య సిబ్బంది నాగలక్ష్మి, శకుంతల పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**మల్యాల, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటున్న సిఎం కేసీఆర్ రైతు రుణమాఫీ అమలు ప్రకటన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మల్యాల మండలం తాటిపల్లిలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు బెజ్జంకి చిన్న దుర్గయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఒరుగంటి రాజు, వార్డు మెంబర్ బొంగోని వెంకట్ గౌడ్, మెట్‌పల్లి మల్లేశం, కొత్తపల్లి ధర్మయ్య, బిసి సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి. ఖాదర్, పారుపల్లి రాజమల్లు, గుండారపు లక్ష్మణ్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## బలవంతపూర్ లో షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో అగ్ని ప్రమాదం

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం బలవంతపూర్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నాగుల రమేష్ అనే వ్యక్తి ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఇంట్లోని ఫ్రిడ్జ్ పేలిపోయి ప్రమాదం సంభవించి విలువైన ఫర్నిచర్, వంట సామాగ్రి, దుస్తులు కాలిపోయాయి. ప్రమాద శబ్దం విన్న వెంటనే అప్రమత్తమై ఇంట్లో సిలిండర్ ని బయటకు తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయ్యింది. కాగా ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ అయ్యే కారణమని భావిస్తున్నారు.

# ఎమ్మెల్యే అవినీతికి బిఆర్ఎస్ అద్దం పడుతుంది

**- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి అభియోగం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, ముఖ్యంగా ఆర్ఎఫ్సిఎల్ కర్మాగారంలో ఉద్యోగాల దందాలు నిర్వహించి, కోట్లాది రూపాయల అక్రమాలకు పాల్పడ్డారని రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి తీవ్రమైన అభియోగం చేశారు. ఇంత కాలం తాము ఎమ్మెల్యే అవినీతి అక్రమాల గురించి మాట్లాడితే తాము కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీలు కాదా అలాగే చిన్న విషయాన్ని భూతద్దంలో పెట్టి పెద్దగా చూపిస్తారు అన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులే స్వయంగా ఎమ్మెల్యే అవినీతి పరుడని ప్రకటించిన విషయాన్ని ఆయన ఉదహరించారు. గోదావరిఖని ప్రెస్క్లబ్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కారణంగా ఈ సారి ఆయనకు బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తే డిపాజిట్ రాకుండా ఓడిపోయి పార్టీ పరువు మర్యాదలు బజారు పాలవుతాయని వారు తెలిపారు. ఎమ్మెల్యే చందర్కు ఈ సారి టికెట్ ఇవ్వకూడదని, పార్టీ అధిష్టానంకు ఐదుగురు ఆశావాహులు విలేకరుల సమావేశంలో బహిరంగంగా ప్రకటించారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ పునర్ ప్రారంభంలో తన సన్నిహిత అనుచరులు, సమీప బంధువులతో ఆర్ఎఫ్సిఎల్లో ఉద్యోగాల మాఫియా ఒకటి రూపొందించి ఆ ఏజంట్ల ద్వారా ఒక్కొక్క ౭రి నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి కాంట్రాక్టు ద్వారా లభించే పనికి ఇది రానున్న కాలంలో పర్మినెంట్ అవుతుందని, ఆ బ్రోకర్లు అమాయక నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పి మోసం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన ఇక్కడి ఉద్యోగాలు, ఇసుక, బూడిద ఇలా అన్నింటిని అమ్ముకున్నాడని వారు ఎద్దేవ చేశారు. భూదందాలు ఇలా అనేక అవినీతి, అక్రమాలు చేయించిన ఎమ్మెల్యే రెండవసారి గెలిస్తే ఇక రానున్న కాలంలో రామగుండంను కూడా అమ్ముకుంటాడని ఆయన వ్యంగ్యగా అనుకరించారు. ఇప్పటికే తమ కాంగ్రెస్ పార్టీ రామగుండంలో తప్పకుండా గెలిపిస్తామని ప్రజలు మాకు హామీ ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే తన పదవీ కాలంలో అవినీతి పనులు తప్ప ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని ఆయన అన్నారు. తాను చెప్పుతున్నట్లు కోరుకంటి చందర్ తన పదవీ కాలంలో ఒక్క రూపాయి ప్రత్యేక నిధులు కింద రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేయించలేదని మహంకాళి స్వామి తెలిపారు. నిజానికి అసమర్ధత గల ఎమ్మెల్యేగా మిగిలిపోతున్నారని ఆయన అన్నారు. ప్రజలు ఈ సారి అయిన ఒక సమర్ధవంతమైన నాయకున్ని ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు ముస్తాఫా, గట్ల రమేష్, చుక్కల శ్రీనివాస్, టి.యుగేందర్, ప్రవీణ్, సతీష్, శివ తదితరులున్నారు.

## నరకాన్ని తలపిస్తున్న రహదారి... పట్టించుకోని పాలకులు

**- ఎన్నికల హామీగానే మిగిలిన రహదారి**

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రతి వర్షాకాలం చిన్న పాటి వర్షానికి ఈ రహదారి బురదమయంగా మారి ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లడానికి ఇబ్బందిగా మారింది. చందుర్తి మండలంలో బండ పల్లి-కిష్టంపేట రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయం, బురదమయంగా మారడంతో ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లడానికి ఇబ్బందిగా మారింది. గత పది సంవత్సరాల నుంచి రహదారికి మరమ్మత్తులకు నిధులు మంజూరు చేస్తామని, ఎన్నికల్లో నాయకులు హామీ ఇస్తున్నారే తప్పా నిధులు మంజూరు చేయడంలో విఫలమయ్యారు. మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపడితే ప్రజలకు ఇబ్బందులు తొలగనున్నాయి. కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి మండలాల ప్రజలు ఈ రహదారి గుండా ప్రయాణం చేస్తారు. చందుర్తి, కొనరావుపేట రెండు మండలాల గ్రామాలకు ఈ రహదారి ఎంతగానో ఉపయో గపడు తుంది. గత సంవత్సరం బండపల్లి-కిష్టంపేట గ్రామ పంచాయతీ పాలక వర్గం రోడ్డుకు తాత్కలిక మరమ్మత్తులు చేపట్టారు. ఈ వర్షాకాలం మళ్లీ రహదారి చెడిపోవడంతోపాటు కిష్టంపేట గ్రామ సమీపంలో ఒర్రె వద్ద వర్షానికి భారీ గుంత ఏర్పడి రహదారి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా ఈ రహదారి మరమ్మత్తులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమైనా పంచాయతీ రాజ్ ఎఈ వెంకటేశ్వర్లను ప్రభాతవార్త వివరణ కోరగా, రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని అన్నారు.

# పెద్దపల్లిలో బిఆర్ఎస్కు భారీ షాక్

**- కాంగ్రెస్లో చేరిన మాజీ ఎమ్మెల్యే బిరుదు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిసి సీనియర్ నాయకుడు బిరుదు రాజమల్లు తన అనుచరులతో కలిసి శుక్రవారం పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వందల వాహనాలతో బిరుదు అనుచరులు హైదరాబాద్ బయలు దేరి వెళ్లారు. పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మాజీ సింగల్ విండో చైర్మన్ వామన్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు ఫాతిమా ఖలీమ్ పలువురు మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, సింగల్ విండో డైరెక్టర్లు మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద హైదరాబాద్కు బయలుదేరిన వాహనాలకు మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిరుదు రాజమల్లు, ఎల్.రాజయ్యలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఒంటెద్దు పోడకలకు వెళ్తున్నారని, కింది స్థాయి నాయకులను, కార్యకర్తలను పట్టించుకోకుండా ఫాసిస్ట్ రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాబోయే



ఎన్నికల్లో విజయ రమణా రావును అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్కు చెందిన మరికొందరు ముఖ్య నాయకులు కాంగ్రెస్లో చేరనున్నట్లు తెలుస్తోంది. బిరుదు రాజమల్లు చేరికతో కాంగ్రెస్లో నూతన ఉత్సాహం నింపింది.

## చైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థులకు నాసా ప్రోగ్రాం పోటీ పరీక్షలు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్లో గల చైతన్య టెక్నో పాఠశాలలో నాసా ప్రోగ్రాం సంబంధించిన కార్యక్రమమును నిర్వహించారు.చైతన్య పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు నాసాకు సంబంధించిన ప్రోగ్రామ్ నిర్వహించి అందులో గెలుపొందిన వారికి మెమొంటల్స్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ టి.సచిన్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో అంతరిక్షానికి సంబందించిన విషయాలు తెలుసుకోవడానికి ఈ నాసా కార్యక్రమం చాలా చక్కగా ఉపయోగపడుతుందని,వారు సైన్స్ కు సంబంధించిన విషయాల పట్ల అవగాహన కలుగు తుందని ,చైతన్య టెక్నో విద్యార్థులు ఎస్ఎస్ఎస్ కాంపిటీషన్లో ఆల్ ఇండియా రెండో బహుమతి గెలుచు కున్న విద్యార్థులను అభినం దించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిబ్యాచ్ ప్రిన్సిపల్ జిజియో,అకాడమిక్ కో ఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు,డీన్ మురళీకృష్ణ,సిబ్యాచ్ ఇంచార్జీ వంశీకృష్ణ,నాసా ఇంచార్జీలు సంజీవ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.






## మదీనా మజీద్ సదర్ షరీఫ్కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



మక్కా యాత్రకు వెళ్తున్న మదీనా మజీద్ సదర్ షరీఫ్కు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్ శుక్రవారం శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ముస్లింలు మక్కా యాత్ర చేయడం అదృష్టంగా భావిస్తారని, మదీనా మజీద్ సదర్ షరీఫ్ ఈ అవకాశం రావడం పట్ల మక్కాన్సింగ్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గఫూర్, దాసరి విజయ్ కుమార్, గౌస్ బాబా తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నల్ల

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని రజక నగర్కు చెందిన ఇప్పకాయల వెంకటమ్మ అనారో గ్యంతో ఇటీవల మృతి చెందగా, మృతురాలి కుటుంబానికి బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి 5వేల రూపాయలు, బియ్యంను పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పిటిసి ఐల రమేష్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి, నాయకులు కొండ సత్తయ్య, పెగడ పరుశ రాములు, ఆడేపు సదానందం తదితరులున్నారు.

## రావికంటి శ్రీనివాస్ను అభినందించిన కోలేటి దామోదర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



మధ్యప్రదేశ్లోని మఖన్ లాల్ చతుర్వేది నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ పాలక మండలి సభ్యునిగా ఇటీవల నియమితులైన సీనియర్ పాత్రికేయుడు రావికంటి శ్రీనివాస్ను తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అభినందించి, శాలువాతో సన్మానించారు. దేశంలో ప్రత్యేకించి జర్నలిజం కోసం ఏర్పాటైన ఏకైక విశ్వ విద్యాలయం మఖన్ లాల్ చతుర్వేది నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ ఈ ప్రతిష్టాత్మక విశ్వ విద్యాలయంలో పాలక మండలి సభ్యులుగా శ్రీనివాస్ నియమితులు కావడం పట్ల కోలేటి దామోదర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన తెలంగాణ బిడ్డ శ్రీనివాస్ 34 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు ఈనాడు, వార్తపత్రికలో పని చేసి, ఇటీవలే పదవీ విరమణ చేశారని అన్నారు. అంతేగాక, దక్షిణ భారత దేశం నసుంచే ఆ విశ్వ విద్యాలయానికి పాలక మండలి సభ్యులుగా ఎంపికైన ఇద్దరిలో శ్రీనివాస్ ఒకరు కారణమని తనకు చాలా గర్వకారణంగా ఉందని అన్నారు.

## పంచాయతీ కార్మికుల బిక్షాటన

చందుర్తి, ప్రభాతవార్త.

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చం దుర్తి, రుద్రంగి మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టి నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలు శుక్రవారంతో 30వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు లింగంపేట, కట్టలింగంపేట, మల్యాల గ్రామాల్లో బిక్షాటన చేశారు. చందుర్తి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య, మండల అధ్యక్షుడు మామిడి నరేష్లు మాట్లాడుతూ గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గంధం ప్రదీప్, పోతు రాజేశం, వాసం కిరణ్ కుమార్, గంగాజల, వజ్రమ్మ పెద్ద ఎత్తున పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడాన్ని ఏ శక్తి ఆపలేదు

**- టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:



రాహుల్‌గాంధీ అనర్హతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం కేంద్రంలోని మోడి ప్రభుత్వానికి చెంప పెట్టు అని రాహుల్‌గాంధీ ప్రధాని కావడానికి ఏ శక్తి ఆపలేదని చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో గంగాధర మండలం మధురనగర్ చౌరస్తా వద్ద శుక్రవారం కార్యకర్తలతో కలిసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యునిగా కొనసాగవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సంతోషంలోమునిగి తెలుతున్నారని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుడి లా పనిచేయాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పిల్లచేష్టాలు మానుకోవాలని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురమల్ల మనోహార్, రోమాల రమేష్, చర్ల పద్మ, బుర్గు గంగన్న, చిప్ప చక్రపాణి, రాచమల్ల భాస్కర్, బట్టు లక్ష్మి, నారాయణ, తోట సంధ్య కరుణాకర్, ముత్యం శంకర్, వొడ్నాల యగ్నేష్, మల్లేశం, మహేందర్, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పుట్టిన బిడ్డకు శ్రేష్టం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ**

చొప్పదండి ప్రభాతవార్త:


పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టిస్తే శ్రేష్టమని అందులో పౌష్టిక విలువలు ఉంటాయని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, గంగాధర ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఒ కస్తూరి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లి పుట్టిన బిడ్డకి తప్పకుండా ముర్రుపాలు పట్టించడంతోపాటు ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పకుండా తాగించాలని సూచించారు. అనుబంధ ఆహారం అందిస్తూ తల్లిపాలు రెండు సంవత్సరాలు కొనసాగించవచ్చని సూచించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్లు పెరుమాండ్ల మానస



గంగయ్య గౌడ్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, మెడికల్ అధికారి మేఘన, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది మెప్మా ఎడిఎమ్‌సి మానస, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై దాడిచేయడం హేయమైన చర్య

చొప్పదండి ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నార చంద్రబాబుపై పుంగనూర్‌లో పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి తన అనుచరులతో దాడి చేయడం హేయమైన చర్య అని ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య అన్నారు. చంద్రాబాబుపై దాడిని ఆయన తీవ్ర స్థాయిలో ఖండించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి జాతీయ అధ్యక్షునిగా ఉన్న ఆయనపై దాడి చేయడం సరైంది కాదని అన్నారు. రాష్ట్రంలో టిడిపి నాయకులకు తిరిగే హక్కు లేదని ప్రశ్నించారు. ఆయనకు భద్రత కల్పించాల్సింది పోయి దాడులు చేయడం సరికాదని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదారణ చూసి ఓర్వలేక దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా స్వామ్య వాదులంతా ఈ దాడిని ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆంధ్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్న పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డిని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం రాముల పల్లె గ్రామానికి చెందిన గంట రాములు, గంట అంజి, బత్తుల భూమయ్య,గంట కుమార్,గంట మల్లయ్య,బత్తుల కుమార్,గంట బక్కయ్యలతో పాటు యువకులు,మహిళలు శుక్రవారం పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్‌పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్‌పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేష్,నియోజకవర్గ కోశాధికారి ఎండి రియాజ్,బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మారం సతీష్‌యాదవ్,చంద్రశేఖర్,అనిల్,కుమార్,రజినీకాంత్,నరేష్‌లు పాల్గొన్నారు.

# జూలపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా గర్భిణీ లకు బాలింతలకు తల్లులకు కిశోర బాలికలకు పోషకాహారం అందిం చారు. ఆరు నెలల శిశు వులకు అన్నప్రసన్న కార్యక్రమా న్ని చేపట్టారు. మండలం ధూళికట్ట గ్రామంలో స్వచ్ఛ శుక్రవారం లో భాగంగా అధికారులు ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి దోమలు వృద్ధి చెందకుండా నిలువ ఉన్న నీటిని తొలగించారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత తమ బాధ్యతగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సంపత్‌రెడ్డి,డాక్టర్ శ్రావణి,సర్పంచులు గొల్లె కావేరి భూమేష్,నర్సింగ్ యాదవ్,ఐసిడిసి సూపర్ వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు,ఏఎన్ఎంలు,ఆశాలు,ఆయాలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జీవిఆర్

మానకొండూరు, ప్రభాత వార్త:



మానకొండూరు మండల కేంద్రంలో జక్కం మధు అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నెల్లి మురళి, బిఆర్ఎస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల మధు, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జ్ గుర్రం కిరణ్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నెల్లి శంకర్, గద్దం సంపత్, పుప్పాల శ్రావణ్, దేశబోయిన ప్రవీణ్, పిండి సందీప్, తాళ్ళపల్లి పరశురాములు గౌడ్, గుర్రం చంద్రమౌళి ఉన్నారు.

# మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

శంకరపట్నం, ప్రభాత వార్త:



బిజెపికి హటావో దేశ్ కి బచావో మహాధర్నా గోడ పత్రికలను శనివారం మండల కేంద్రంలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆవిష్కరించారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆగస్టు 9, 10 తేదీల్లో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏఐటియూసి మండల, బికెపి కార్యదర్శి కన్నం సదానందం, సహాయ కార్యదర్శి తాడవేణి రవి, కార్యదర్శి కన్నం సదానందం, సహాయ కార్యదర్శి తాడవేణి రవి, కార్యదర్శి జానపద దేవయ్య, మేకల రవి, దొమ్మెటి వెంకట స్వామి, కొమురయ్య, తిరుపతి, సదానందం, బిక్షపతి, అనిల్, శ్రీనివాస్, సత్యం, మల్లేష్, కాజా, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనుహ్య స్పందన లభించింది. ఈ మేరకు చొప్ప దండి పట్టణంలోని సిఎస్ఐ చర్చి వద్ద రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో నేత్రవైద్య శిబిరం నిర్వహించగా 54 మంది కంటి పరీక్షలను చేయించుకోగా, 29 మందికి కంటి ఆపరేషన్ నిర్ధారణ అయింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి దూస రాము, కోశాధికారి రాజేష్‌పవార్, కౌన్సిలర్ కొత్తూరి మహేష్, నరేష్, క్యాబినేట్ సభ్యులు కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ వల్లాల క్రిష్ణహరి, పెద్ది లక్ష్మికాంతం, కొల్లూరి జితేందర్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ చింతల రవి, తొడుపునూరి లక్ష్మయ్య, నలుమాచు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాబిషేకం

చొప్పదండి ప్రభాతవార్త:



రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేస్తూ గుజారాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రిం హైకోర్టు స్టే విధించడంతో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. అనంతరం మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీపై కుట్రపురితంగా కేసులు పెట్టడాన్ని యావత్ దేశం క్షమించదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పురం రాజేశం, మాజీ సర్పంచ్ మునిగాల సుధీష్ణ సుధాకర్ గౌడ్, గుంటి మల్లయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, నాయకులు మావురపు రాములు, పెద్ది రాజేందర్, పురమల్ల రాజశేఖర్, నిజానపురం చందు, సంబోజి సునిల్, గొల్లె సంపత్, ఈర్ల కుమార్, కళ్యాణపు శ్రీనివాస్, మేడి శంబయ్యగౌడ్, బొడిగె తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మండల తహసీల్దార్‌గా నరేందర్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల తహసీల్దార్‌గా జె. నరేందర్ పదవి బాద్యతలను స్వీకరించారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్లు బదిలీలు కావడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన జె. నరేందర్ చొప్పదండి తహసీల్దార్‌గా బాధ్యతలను స్వీకరించారు. చొప్పదండిలో విధులు నిర్వర్తించిన తహసీల్దార్ అంబటిరజిత పెద్దపల్లి జిల్లాకు బదిలి అయ్యి సుల్తానాబాద్ తహసీల్దార్‌గా బదిలి అయ్యారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల నయాబ్ తహసీల్దార్ కళావతి, జూనియర్ సహాయకులు మోహన్ రెడ్డి, పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలో శుక్రవారం 224 ఆవులు,గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు ఎలిగేడు పశు వైద్యాధికారి ఝాన్సీ తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి,ఎలవ్వ,రాజేశ్వర్‌రెడ్డి,గోపాలమిత్ర సమ్మెలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 7లోగా ఇన్‌స్పైర్ నామిషేన్లు పూర్తి చేయాలి

## ... జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ నామినేషన్లను ఈనెల 7వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక డీఆర్‌సి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని యాజమాన్యాలలో 6 నుండి 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇన్‌స్పైర్ ఎగ్జిబీషన్ ఒక వలం లాంటిని పేర్కొన్నారు. ప్రతీ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థుల వివరాలను నామినేషన్ చేయడానికి వీలుంటుందని పేర్కొన్నారు. ప్రతీ పాఠశాల నుండి ఐదు నామినేషన్లు అయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలని కోరారు. దేశ వ్యాప్తంగా 1లక్ష ప్రాజెక్టులను, రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల ఉత్తమ ప్రయోగాలను ఎన్నిక చేయడం జరుగుతుందని వీటిలో ప్రతీ ఒక్క ప్రాజెక్టుకి రూ. 10వేలు కేటాయిస్తారని పేర్కొన్నారు. ఈ పదివేల రూపాయలు ప్రాజెక్టు తయారికి వినియోగించుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ డబ్బులను ప్రభుత్వం నేరుగా విద్యార్థి అకౌంట్‌లో వేస్తుందని తెలిపారు.




అనంతరం మండల విద్యాధికారి గడ్డం బిక్షపతి మాట్లాడుతూ ఇన్‌స్పైర్ నామినేషన్ చేయాలంటే ప్రతీ విద్యార్థి సంబంధించిన విద్యార్థి పేరు, తండ్రి పేరు, తల్లి పేరు జన్మ తేది ఆధార్ నెంబరన కులం, బ్యాంకు అకౌంట్ ఉండాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పాఠశాల ప్రధానో పాధ్యాయులు కోల్పోకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ హైమద్, రిసోర్స్ పర్సన్‌లు మామిడాల తిరుపతయ్య, వైరాగడే లక్ష్మణులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో వంతెనలపై చర్చించిన ఎమ్మెల్యే

**సిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

వర్షాకాల అసెంబ్లీ సమావేశం జీరో అవర్‌లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై శుక్రవారం మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో ఇటీవల కురిసిన వర్షంతో రోడ్లు వంతెనలు చాలా వరకు దెబ్బ తిన్నాయని, పొడవైన వంతెనలు లేని కారణంగా ఇటీవల ముగ్గురు వ్యక్తులు వాగులో కొట్టుకొని పోయి మృతిచెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని తుంపెల్లి, కరంజి వాడ, జనకాపూర్, వాడిలోద్ది, లోకారి, నంబాల, కనరగమ్, బారికరావుగూడ గున్నూర్, పిట్టేగుడ, కొద్దిగూడ, బుగ్గగూడ, అప్పపల్లి, గోండ్ కొసరా, లెండి గూడ, రాంపూర్ వంటి వాగులపై హైలేవల్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని, ఆదే విధంగా నిర్మాణ దశలో ఉన్న గుండి, ఆనారపల్లి, కిషన్ నాయక్ తండా, అమీన్‌గూడ, పవన్ మడుగు వంతెనలను త్వరిగతిన పూర్తి చేయాని ఎమ్మెల్యే సభాపతి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఈ సమస్యలపై రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి స్పందిస్తూ ఆసిఫాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.




# ఏఎన్‌ఎంల అరెస్ట్ పట్ల నిరసన

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై ధర్నాలో పాల్గొనేందుకు హైదరాబాద్ వెళ్తున్న సెకండ్ ఏఎన్‌ఎంల అరెస్టును నిరసిస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో వేములవాడ బ్రిడ్జి వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ లాక్‌డౌన్ సమయంలో సెకండ్ ఏఎన్‌ఎంలు ప్రాణాల సైతం లెక్కచేయకుండా కరోనా లాక్‌డౌన్ సమయంలో విధులు నిర్వహించి ప్రజల ప్రాణాల కోసం ఎంతో పనిచేసిన వాళ్ల కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంట్రాక్టు బేసిక్‌లో ఉన్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని వేలాది నౌకర్లు ఇస్తామని ఇయాల దాటేసి వాళ్ల హక్కుల కోసం సమ్మె చేసే అవకాశం లేకుండా అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. వెంటనే ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించి జీతాలు పెంచి ఉద్యోగాలను రెగ్యూలరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లా దేవరాజ్, బొంబాయి లక్ష్మణ్, పెంట శ్రీను, కోరెపు శ్రీను, దప్పు శ్రీను, లాలమ్మ, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**పెంచికల్‌పేట్, ప్రభాతవార్త :**



పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం షణ్ముక మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ఈ క్యాంపులో 170 మంది ప్రజలకు డాక్టర్ లక్ష్మి ప్రసాద్, దివ్య వారి ఆధ్వర్యంలో ఉచిత షుగర్, రక్త హీనత పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేశారు. ఈ సందర్భంగా షణ్ముక హాస్పటల్ యాజ మాన్యం షణ్ముక మల్టీ స్పెషాలిటిలో ఆడపిల్ల జన్మిస్తే ఉచిత వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆర్ ఎంపీలు, యువకులు, సుపత్రి యాజమాన్యం, సిబ్బంది, పాల్గొన్నారు.

# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**దహెగాం, ప్రభాతవార్త :**



రైతులకు రుణమాఫీ పున: ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ఆధ్వర్యంలో దహెగాం మండల జడ్పీటిసి తాళ్లపెల్లి శ్రీనివాస్‌రావు మెయిన్ మార్కెడ్ చైరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రుణమాఫీ చేసేందుకు కేసిఆర్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని కొనియాడారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కంబగోని సంతోష్‌గౌడ్, మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బండి సంజయ్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన వేములవాడ బిజెపి నాయకులు

**వేములవాడ, ప్రభాతవార్త :**




బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బండి సంజయ్ శుక్రవారం శంషాబాద్ విమానాశ్రయంలో వేములవాడ బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న బండి సంజయ్‌కు బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజు, వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, వేములవాడ బిజెపి నియోజకవర్గ ఇంచార్జి మార్త సత్తయ్యతో పాటు వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.

## రైతులకు దీర్ఘకాలిక రుణాల చెక్కుల పంపిణీ

**వేములవాడ, ప్రభాతవార్త :**



రైతుల కోసమే ప్యాక్స్ పనిచేస్తుందని పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. వేములవాడ ఫ్యాక్స్ కార్యాలయంలో రైతులకు రైతు ధీర్ఘకాలిక రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం ఫ్యాక్స్ పనిచేస్తుందని, రైతులు వినియోగించుకోవాలన్నారు. రూ.4630000 మొత్తం చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్‌లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రేగులపాటి కృష్ణదేవరావు

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**



రైతులకు అప్పులు లేని తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని సింగిల్విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కొరకు ఉచిత కరెంటు తాగునీరు, సాగునీటికి, పరిశ్రమలకు, ఇబ్బంది పడవద్దని భారీ నీటిపారుదల రిజర్వాయర్ల నిర్మాణం చేయడం యావత్ ప్రజానీకం హర్షిస్తుందన్నారు. కొన్ని పార్టీలు అధికారంక ఓసం రైతుల్ని రుణం తీసుకోమని మేం అధికారంలోకి వస్తే రుణాలు మాఫీ చేస్తామని ప్రకటిస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర ప్రభుత్వానికి చెంప చెల్లుమనేట్టు సుప్రీం కోర్టు స్టే తీర్పు

## - సుప్రీం స్టే విధించడాన్ని స్వాగతిస్తూ స్వీట్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో అభియాన్ యాత్రతో ప్రజల్లో ఆయనకు వచ్చిన ప్రజా ధారణ జీర్ణించుకోలేక తప్పుడు కేసులు బనాయించి అడ్డు తప్పించాలని తప్పుడు ఆలోచన చేసిన కేంద్ర ప్రభుత్వానికి చెంప చెల్లుమనేట్టు సుప్రీం కోర్టు స్టే తీర్పు నిచ్చిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సూరత్ కోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టే విధించడాన్ని స్వాగతిస్తూ రామగుండం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో స్వీట్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎటూ చూసినా విద్వేషం, మతకలహాలు ప్రభుత్వ సంస్థల అమ్మకం ఇలాంటి ఎన్నో విషయాలను ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీని అడ్డు తప్పించేందుకు ఈ మోడీ ప్రభుత్వం శత విధాలుగా ప్రయత్నం చేస్తూ ఎన్నో తప్పుడు కేసులు పెడుతూ ఒక నియంతలాగా వ్యవహరిస్తుందని, ఇలాంటి ఎంతో మంది నియంతలు కాలగర్భంలో కలిసి పోయారని,



రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి పరాభావం తప్పదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, గాదం విజయానందు, పెద్దెల్లి ప్రకాష్, బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు యుగేందర్, కొప్పుల శంకర్, తిప్పారపు శ్రీనివాస్, దూళికట్ట సతీష్, గడ్డం శేఖర్, ఫజల్, గౌస్ పాషా, స్వప్న, కిరణ్, ఉదయ్, దుర్గాప్రసాద్, రామస్వామి, కార్తీక్, మహేష్, అప్పాసి శ్రీను, సిరిశెట్టి సతీష్, శాంతి కుమార్, ప్రవీణ్, వసంత్, పులి రమేష్, ఇండ్ల ఒదెలు తదితరులున్నారు.

# రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యం

### రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి

### - రైతు రుణ మాఫీతో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

ముత్తారం, ప్రభాతవార్త.

దేశంలో మరేతర రాష్ట్రంలో లేనివిధంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ పాలన కొనసాగిస్తున్నారని ముత్తారం రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి అన్నారు. 19వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీకి సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేయడంతో ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు బంధు సమితి అధ్యక్షులు, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కళ్లల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. తెలంగాణ రైతన్న పొందుతున్న ఫలాలను దేశ రైతన్న ఆకాంక్షిస్తున్నారని అన్నారు. రైతు పక్షపాతి కెసిఆర్ అని చెప్పారు. రైతులు సిఎం కెసిఆర్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, వైస్ ఎంపిపి సుదాటి రవీందర రావు, సర్పంచ్‌లు ఉప్పు



సుగుణ శ్రీనివాస్, మేడగోని సతీష్, గాదం స్రవంతి శ్రీనివాస్, ఎర్రం శారద సదానందం, ఎంపిటిసిలు రామగళ్ల పోచమ్మ మధూకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పప్పు చం ద్రమౌళి, కురాకుల ఒదెలు, ఇల్లందుల అశోక్, సింగల్ విండో డైరెక్టర్లు అలుగం పావన్న, గిరి వీరేందర్, రైతు బంధు గ్రామ అధ్యక్షుడు చల్ల సమ్మన్న, బర్ల కుమార్, ఎర్రెల్లి పాపారావు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మాదాసి రమేష్, జంగా వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు భూపల్లి మొగిలి, కన్నూరి ఒదెలు, తోట సత్తన్న, సిరారాపు కుమార్, రాంప్రసాద్, పుట్లూరి బాబు, మల్యాల శంకర్, బాలమల్లు, నీలం అంజి, రైతులున్నారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలి

## - సిఎం కెసిఆర్‌కు పోస్టు కార్డులు పంపిణీ ముత్తారం ప్రెస్‌క్లబ్ సభ్యులు

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు పరచాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (ఐజెయు) నాయకులు డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ముత్తారం ప్రెస్‌క్లబ్ సభ్యులు సిఎం కెసిఆర్‌కు పోస్టు కార్డులు పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ఈ విషయాన్ని సిఎం కెసిఆరే స్వయంగా అనేక సభల్లో, సమావేశాల్లో చెప్పారని తెలిపారు. అయినప్పటికీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను ఇంత వరకు సిఎం కెసిఆర్ అమలు పరచలేదని అన ఆనరు. అర్హులైన



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న జర్నలిస్టులకు జర్నలిస్టు బంధు పథకాన్ని అమలు పరచాలని కోరారు. కార్యక్రమంలో ముత్తారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అక్కల నారాయణ వర్మ, టియుడబ్ల్యూజె జిల్లా ఇసి మెంబర్ గిరవేన రాకేష్, ప్రెస్ క్లబ్ సభ్యులు అనుము వీరాస్వామి, వెల్ల రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనంతుల సంతోష్, కాసు తిరుపతి, మల్యాల దేవేందర్, చెలుకల యుగేందర్ తదితరులున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావం ప్రకటించిన నాయకులు

పాలకుర్తి, ప్రభాతవార్త.

డిమాండ్లను పరిష్కరించాలని పాలకుర్తి మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనక్ ప్రసాద్ సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం చూసిచూడనట్లు వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటంలో గ్రామ పంచాయతీ కార్మికులదే ప్రధాన పాత్రని అన్నారు. పంచాయతీ కార్మికులకు 19వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని, మృతి చెందిన కార్మికునికి కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, అప్పటి వరకు గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టే ఆందోళనకు ఐఎన్‌టియుసి మద్దతుగా ఉండి, అవసరమైతే పోరాటంలో సైతం పాల్గొంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు, జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్, నర్సింహా రెడ్డి, ధర్మపురి, వికాస్ కుమార్ యాదవ్, అల్లావుద్దీన్, లక్ష్మీపతి గౌడ్, వికాస్ కుమార్, శ్రీరాగని రాజేశం, దేవి భూమయ్య తదితరులున్నారు.

మంథని వార్త

## చంటి పిల్లలకు తల్లి పాలే బలమైన పౌష్టికాహారం

గోదావరిఖని, ప్రభాతవార్త.

చంటి పిల్లలకు తల్లి పాలే బలమైన పౌష్టికాహారమని పలువురు అన్నారు. రామగుండం లయన్స్ క్లబ్ మగు నిర్వహణలో తల్లి పాల వారోత్స వాల్లో భాగంగా స్థానిక లక్ష్మినగర్‌లోని లక్ష్మివాణి ఆసుపత్రిలో గర్భిణులకు శాస్త్రోక్తంగా శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు మూడు గంటల లోపు ముర్రి పాలు పట్టించాలని అన్నారు. ప్రతి రోజూ తల్లి పాలు పట్టించడం ద్వారా అనేక రకాల వ్యాధులు పిల్లలకు దరిచేరకుండా శక్తిని ఇస్తుందని అన్నారు. తల్లులకు కూడా కొన్ని రకాల క్యాన్సర్స్, ఉబకాయం రాకుండా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మగువ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ లక్ష్మివాణి, గాలి సునీత, మగువ బాధ్యులు బంక కళావతి, డాక్టర్ సంక్షేమ రెడ్డి, చింతి రెడ్డి సంతోషా రెడ్డి, బీనాసింగ్, భాగ్యలక్ష్మి, జయ, అనిత, భవానీ తదితరులున్నారు.

## తల్లి పాలలో అనేక పోషకాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



తల్లి పాలలో అనేక పోషకాలుంటాయని అంగన్‌వాడీ టీచర్ టి.శైలజ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు ఎస్సీ కాలనీ ఒకటవ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ జి.శైలజ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తల్లి పాల విశిష్టతపై అవగాహన కల్పించారు. తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని, తల్లి పాలు పిల్లలు అన్ని రకాలుగా ఎదిగేందుకు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. అంతేగాకుండా తల్లి పాలు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. పుట్టిన బిడ్డకు మూడు గంటల్లోనే ముర్రు పాలు పట్టించాలని అన్నారు. ముర్రు పాలు అమృత తుల్యం అని చెప్పారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ మంజుల, ఏకల శ్రీలత, శ్రీచక్ర, జిట్టవేన సుమలత, లయ, మోతె సరస్వతీ, ఎం.కల్పనలున్నారు.

## స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ ఫీజు రియింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా జమ్మికుంట పట్టణంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ.... ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హస్టళ్ళను పునఃనిర్మించాలని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 26వేల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నదని, కనీసం మౌళిక వసతులు లేవు విద్యా పర్యవేక్షణ అధికారులు లేమి కనిపిస్తుందన్నారు. కళాశాలలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని మౌళిక వసతులు కల్పించాలని కోరారు. మన ఊరు మన బడి చేపట్టి మొదటి విడతలో చేపట్టిన స్కూళ్లలో పనులు ఇంకా పూర్తి కాలేదని, అనేక స్కూళ్ళలో కనీస సౌకర్యాలు లేవని అన్నారు. తెలంగాణలో శిథిలావస్థలో ఉన్న విద్యాసంస్థలను పునర్నాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉద్యమం దాల్చే పరిణామం తలెత్తుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు లోకిని రమేష్, మారుతి, శివ, అరవింద్, అక్షయ్, కుమార్, మణి తదితరులు పాల్గొన్నారు.

# బిర్యాని బువ్వలో.. బొక్కల లొల్లి

### పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయితీ

### కేసు నమోదు చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారిని

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

ఈ రోజుల్లో ఆర్థికంగా ఉన్నవాళ్లు, లేనివాళ్లు అని తేడా లేకుండా వారంలో ఒకటి రెండు సార్లు బిర్యాని పాయింట్లలో బిర్యాని తినడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అలాంటి ఒ విచిత్రమైన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని గాంధీచౌక్‌లో ఉన్న రెడ్ బకెట్ ఫ్రాంచైజీ బిర్యాని పాయింట్‌లో గురువారం రాత్రి వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఐలవేని కుమార్ అనే వ్యక్తి చికెన్ బిర్యాని కొనుగోలు చేసి ఇంటికి తీసుకువెళ్లాడు. కుటుంబ సభ్యులతో కలిసి రాత్రి బిర్యాని తింటుండగా, అందులో రెండు, మూడు బొన్ పీస్‌లు(బొక్కలు) వచ్చాయి. వాటిని నిమిలిని దంగటం లేదు.. కొరికిన దంగటం లేదు.. చివరికి గట్టి వస్తువుతో పగులగొట్టిన పగలకపోయేసరికి బొన్‌పీస్ పై అనుమానాలు వచ్చాయి. ఆ వెంటనే సదరు వ్యక్తి బిర్యాని, ఆ బొక్కల పీస్ తీసుకుని జమ్మికుంటలోని బిర్యాని పాయింట్‌కు చేరుకున్నాడు.

బిర్యాని పాయింట్‌లో ఉన్న వ్యక్తితో బిర్యాని కొనుగోలు చేసిన కుమార్ గొడవకు దిగాడు. వారిద్దరి మధ్య తీవ్రంగా 20నిమిషాల పాటు వాగ్వాదం జరిగింది. దీనితో దారినపోయే జనం గుమిగూడారు. ఈ విషయం వంద అడుగుల దూరంలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో పోలీసుల చెవిన పడింది. హుటాహుటిన స్థానిక పోలీసులు బిర్యాని పాయింట్‌కు చేరుకుని, బిర్యాని బువ్వను, గొడవ పడిన ఇద్దరు వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. జరిగిన సంఘటన తెలుసుకున్న పోలీసులు హుజురాబాద్ ఫుడ్ సేఫ్టీ అధికారి



అనూషకు సమాచారం అందించగా శుక్రవారం ఉదయం వారు హుటాహుటిన జమ్మికుంటకు చేరుకున్నారు. బిర్యాని పాయింట్లలో వంటలకు వారు వాడుతున్న ఆహారపదార్థాలను, ఈరోజు వండిన వంటలను పూర్తిగా పరిశీలించి, అంతుచిక్కని ఈ చికెన్ బొక్క గట్టితనాన్ని పరిశీలించిన ఫుడ్‌సేఫ్టీ అధికారులు పలు అనుమానాలు రావడంతో బిర్యానిని, గట్టిగా ఉన్న బొక్కలను సీల్ చేసి పరీక్షలకు పంపించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారిని అనూష తెలిపారు. ఆమె వెంట వారి సిబ్బంది పాల్గొన్నారు. బిర్యానిలో ఈ బొక్కల పంచాయితీ జమ్మికుంట పట్టణంలో దావనంలా వ్యాపి ంచింది. జమ్మికుంట పట్టణంలో 50కిపైగా బిర్యాని పాయింట్లు కనీసం మున్సిపల్ అధికారుల పర్మిషన్‌లేకుండా, బాయిలర్ చికెన్ కాకుండా లేయర్ కోళ్ల చికెన్ వాడుతూ, మటన్ బిర్యానీలో మేకపోతులు, గొర్రెపోతులు కాకుండా, బక్కచిక్కిన ముసలి గొర్రెల మాంసాన్ని వాడుతూ, కస్టమర్ల బలహీనతలను బిర్యాని పాయింట్ల యజమానులు సొమ్ము చేసుకుంటున్నారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా నడుపుతున్న బిర్యాని పాయింట్ల నుండి మున్సిపల్ అధికారులకు ప్రతినెల వారి మాముళ్లు వారికి ముడుతున్నాయని ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. జమ్మికుంటలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, తోపుడు బండ్లు, బిర్యాని పాయింట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

-

# నిర్మలమైన మనస్సు భగవంతుని ఆలయం

### అంబరిషోపాఖ్యానం వింటే ఏకాదశవ్రత ఫలితం

### ఆదిత్యహృదయ స్తోత్రం ప్రతి ఒక్కరు పఠించాలి

### సూర్య,చంద్రులను పూజిస్తే ఇబ్బందులుండవు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అంబరిషోపాఖ్యానం ఎవరైతే వింటారో వారికి ఏకాదశవ్రత ఫలితం లభిస్తుందని శృంగేరి శారదాపీఠం ఆస్థాన పౌరాణికులు,బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోషకుమార్ శాస్త్రి ప్రవచించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో నడుస్తున్న భాగవత సప్తాహం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.వూటూరి అశోక్‌బాబు,రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో బాగవత సప్తాహం శుక్రవారం ఐదవ రోజుకు చేరుకోగా గజేంద్రమోక్షం,వామన చరిత్ర,మత్స్య అవతారం,మత్స్య పురాణం,అంబరీష మహర్షి చరిత్ర ఘట్టాలను సంతోష్‌కుమార్ శాస్త్రి భక్తుల కళ్లకు కట్టినట్టు వివరించారు.సాయంత్రం వేళలో హనుమాన్ చాలీషా పారాయణం చేసి శ్రీకృష్ణ జననం సందర్భంగా మహిళలు కోలాటాలు ఆడారు.జగిత్యాల జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ కార్యక్రమంలో పాల్గొనగా బాచంపెల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి ఆశీర్వాదం చేశారు.అలాగే ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి,కళాశ్రీ అధినేత గుండేటి రాజులను సంతోష్ కుమార్ శాస్త్రి సన్మానించి బాగవత గ్రంథాలను అందించి ఆశీర్వదించారు.ఈ సందర్బంగా డాక్టర్ సంతోష్‌కుమార్ శాస్త్రి అభిభాషణ చేస్తూ సూర్యవంశంలో



ఉద్భవించినవాడే అంభరీషుడని,అంబరిశుని గూర్చి తెలుసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందన్నారు.ఆదివారం స్త్రీ,మధు,మాంసాధులను ముట్టకూడదని,క్షవరం చేయించుకోరాదని,ఆదివారం అందరూ పవిత్రంగా ఉండి,దైవారాధన చేయాలని బ్రహ్మశ్రీ సూచించారు.వ్యాస,గురుపౌర్ణమికి సాయిబాబాకు ఎలాంటి సంబందంలేదని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో చెట్ల చంద్రశేఖర్,కొత్త మోహన్,పల్లెర్ల కిషన్,సత్యనారాయణ,మధుశర్మ,కోటగిరి రమేష్,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం,బొల్లం చంద్రశేఖర్, రేవతి, వంశీకృష్ణ, స్పందన, రేణికుంట ఉమాశంకర్,సృజన,రాచకొండ సుధాకర్,సత్యవతి,ఆమెటి భూమయ్య,గౌరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై దౌర్యంగా పోరాడుతాం

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 4 ప్రభాతవార్త*

అధికార పార్టీ చేస్తున్న అగడాల వలన కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేసేది లేదని,వారు పెట్టె అక్రమ కేసులను దౌర్యంగా పోరాడి ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామంలో నాణ్యత కలిగిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని కూల్చి అదే స్థలంలో వైద్య అరోగ్య కేంద్రాన్ని నిర్మించాలనుకుంటున్న అధికారపార్టీకి చెందిన సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్‌ను ప్రశ్నించిన మాజీ సర్పంచ్ గుండు నరేందర్‌గౌడ్‌పై దాడి చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో అక్రమ కేసును బనాయించడాన్ని నిరసిస్తూ తక్కెళ్లపాడ్‌లోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సుమారు 70మంది పిల్లలు కలిగిన అంగన్‌వాడీ భవనాన్ని ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా కూల్చాలనుకోవడం శోచనీయమన్నారు. వాస్తవానికి అసుపత్రి నిర్మాణం కోసం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన స్థలాన్ని వదిలిపెట్టి చక్కగా నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని కూల్చడం సరైంది కాదన్నారు. మంచిస్థితిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని కూల్చడంతో అందులో ఉన్న విద్యార్థులు ఎక్కడ చదువుకోవాలి అని ప్రశ్నించారు. దీనిని ప్రశ్నించేందుకు వెళ్లిన నరేందర్‌గౌడ్‌పై అమానుషంగా దాడి చేయడమే కాకుండా తప్పుడు కేసులు బనాయిస్తూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నరేందర్‌గౌడ్‌పై సదరు అధికార పార్టీకి చెందిన సర్పంచ్ బిక్షంగౌడ్ భార్య సంబంధిత పోలీస్ అధికారికి ఫోన్ చేసి ఫిర్యాదు తీసుకోవద్దని చెప్పడంతో పాటు అతడిని నిర్బందించాలని చెప్పడం జరిగిందన్నారు. ఇది తెలియక నరేందర్‌గౌడ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే అతని ఫిర్యాదును తీసుకోకుండా అతన్ని స్టేషన్లోనే కూర్చోవాలని బెదిరిస్తుండడంతో భయపడి పోలీస్ స్టేషన్లో తనకు పోలీసుల నుండి ప్రాణహాని ఉందని అక్కడి నుండి కనిపించకుండా పోయాడన్నారు. రాత్రి వరకు నరేందర్‌గౌడ్ ఇంటికి చేరుకోకపోవడంతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు తమకు సమాచారం అందిస్తే వారిని పరామర్శించడం కోసం వచ్చినట్లు తెలిపారు.

ధర్మపురి వార్త

## పౌష్టికాహారంతోనే పండంటి బిడ్డకు జన్మ

*త్రిపురారం,4ఆగష్టు,ప్రభాతవార్త:*



గర్భిణీలు బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకుంటేనే పండంటి బిడ్డకు జన్మనిస్తారని పెద్దదేవులపల్లి వైద్యాధికారిణి ప్రియాంక అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు బలవర్ధకమైన పోషకవిలువలతో కూడిన ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ ఫరీదాబేగం మాట్లాడుతూ జిల్లా పరిపాలనాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం త్రిపురారం,పెద్ద దేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యపరీక్షలకొరకు వచ్చిన గర్భిణీస్త్రీలతో పోషకవిలువలు గల బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డకు శిశువులకు జన్మనివ్వాలని అన్నారు. శిశువులు,గర్భిణీస్త్రీలు,బాలింతలు,కిశోరబాలికలు, అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ముబాసిరాజొద్దిన్,సిహెచ్‌ఓ తావునాయక్,హెల్త్ సూపర్వైజర్లు లలితకుమారి,ధనమ్మ, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, పర్వీన్‌బేగం, శైలజ,ఎల్లేశ్వరి, సరిత ఆశాకార్యకర్తలు సలీమా, అశ్విని, సైదమ్మ, కృష్ణకుమారి, ,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల శ్రమ దోపిడిని నివారించాలి

*త్రిపురారం,4ఆగష్టు,ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీలో పారిశుధ్యం,త్రాగునీరు తదితర విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్మికులకు సమయపాలన లేకుండా శ్రమదోపిడీ చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి దైద శ్రీను అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిభిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా రైతుకూలి సంఘం నాయకులు కొప్పు వెంకన్నతో కలిసి మాట్లాడుతూ సమ్మెవల్ల గ్రామాలలో చెత్తచెదారం పేరుకుపోయాయని, మల్టీపర్పస్ విధానంతో కార్మికులతో రోజుకు 12నుండి 15గంటలు పని చేయించుకుంటున్నారని,వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,వారి న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవచూపాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలె సాంబయ్య, సిపిఎం నాయకులు గోగుల ఇద్దయ్య, ఎస్‌కె జానీ, భిక్షం,పంచాయతీ కార్మిక సంఘం నాయకులు ముత్తమ్మ, మేకల సైదులు, చింతకుంట్ల వెంకన్న, నాగయ్య, భద్రమ్మ, శీను,తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయంతో సత్ఫలితాలు

*త్రిపురారం,4ఆగష్టు,ప్రభాతవార్త:*

రైతులు ఒకే పంట విధానాన్ని విడనాడి సమీకృత వ్యవసాయంతో సత్ఫలితాలు పొందవచ్చుని దక్షిణ తెలంగాణ మండలి సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎం.మల్లారెడ్డి అన్నారు. మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సమీకృత వ్యవసాయ విధానంపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని,పంటల ఎంపిక ,మార్పిడితో పాటు ఒకే వ్యవసాయ క్షేత్రంలో సమీకృత వ్యవసాయం చేయాలన్నారు. దీంతో ఆహార,ఆర్థిక, పోషక భద్రత లభిస్తుందన్నారు. అనంతరం నాబార్డు డిడిఎం సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రత్తవేత్తలు ,అధికారుల సూచనలు పాటించి సాంకేతిక సహాయాన్ని వినియోగించుకుని తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం పొందే పద్దతులను అవలంభించాలన్నారు అనంతరం డ్రోన్లతో విత్తనాలు,ఎరువులు చల్లే విధానాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంఅధిపతి డాక్టర్ ఎన్ లింగయ్య, కెవికె కార్యక్రమాల సమసన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలతాదేవి, శాస్త్రవేత్తలు శ్రీధర్,శివప్రసాద్, అధ్యాపకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కరోనా మహమ్మారి అనంతరం ఆర్థికంగా ఇబ్బంది ఉన్నా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నంలో భాగంగా 19వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని,గతంలో ఎక్కడా రెండు విడతల్లో రైతు రుణమాఫీ చేయలేదని రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.



## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

- జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి - ఓడేడులో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



**ముత్తారం, ప్రభాతవార్త:** ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి తెలిపారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి మాట్లాడుతూ ఇసుక మేటలు వేసిన పంట పొలాల్లో ఆయిల్ పామ్ పంట వేయడం వల్ల ఇసుక మేట తీసే ఖర్చు తగ్గుతుందని అన్నారు. అంతేగాకుండా ఆయిల్ పామ్ పంట వరదలకు, వడగండ్లకు తట్టుకోగలుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 6 సంవత్సరాల తరువాత ఎకరానికి లక్ష రూపాయల చొప్పు ఆదాయం వస్తుందని చెప్పారు. మరో ముఖ్య అతిథి జిల్లా ఉద్యానవన అధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలో చీడ పీడల సమస్య తక్కువ అని తెలిపారు. తిరుమల ఆయిల్ సిహెచ్ఇఎం అధికారులు మాట్లాడుతూ ఆసక్తిగల రైతులను బస్సులో ఖమ్మంకు తీసుకు వెళ్లి, నేరుగా ఆయిల్ పామ్ పంటను చూపించి, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేస్తామని చెప్పారు. అనంతరం ఎంపిటిసి కిషన్ రెడ్డి పది ఎకరాలు, సర్పంచ్ బక్కారావు రెండు ఎకరాలు, మొత్తంగా రైతులతో కలిపి 20 ఎకరాలకు డిడి చెల్లించారు. సదస్సులో మంథని ఎడిఎ మురళి, మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, సర్పంచ్ బక్కారావు, ఎంపిటిసి కిషన్ రెడ్డి, ఉద్యానవన అధికారి శ్రీకాంత్, ఎఇఓ శ్రీలేఖ, కన్వీనర్లు రాజిరెడ్డి, పాపారావు తదితరులున్నారు.

## ఓబి తొలగింపునకు సంబంధించి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ పిఅండ్‌పి జి.వెంకటేశ్వర రెడ్డి, కార్పొరేట్ జిఎంలు కంపెనీలోని ఓపెన్ కాస్టు గనుల నుంచి ఓవర్ బర్డెన్ తొలగింపునకు సంబంధించి, ఓబి కాంట్రాక్టర్స్‌కు సంబంధించిన పలు విషయాలపై అన్ని ఏరియాల జిఎంలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓబి రిమూవల్ సమయంలో తగిన రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ 1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్, ఏజెంట్ 11 గ్రూప్ చిలుక శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## అతి వర్షం.. ఆపార నష్టం

- పంట పొలాల్లో ఇసుక మేటలు - తొలగించేందుకు రైతు కష్టాలు
- కొట్టుకుపోయిన కల్వర్టులు - కూలిన ఇల్లు - తెగిపోయిన రోడ్లు
- వాహనాల రాకపోకలు ఇక్కట్లు - ఇళ్లలోకి వరద నీరు
- ఇప్పుడే కొలుకుంటున్న గ్రామాలు - మరమ్మతుల పై దృష్టి సారించని అధికారులు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఇటీవల ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షాలకు రైతులకు ఆపార నష్టం కలిగింది. మునుపెన్నడూ లేని విధంగా వానలు కురియడంతో పంట పొలాల్లో, చేనుల్లో భారీగా వరద చేరి పంట పూర్తిగా ధ్వంసమైంది. రోజుల తరబడి నీరు నిలిచిపోవడంతో పంట కుళ్లిపోయింది. పంటల పై పెట్టుబడి పెట్టిన రైతులు పూర్తిగా నష్టపోయారు. వరద ఉధృతికి వందల ఎకరాల్లో ఇసు మేటలు వెలిశాయి. వీటిని ఎలా తొలగించాల్లో తెలియక రైతులు తలలు పట్టుకుంటున్నారు. కోనరావుపేట మండలంలో 28 గ్రామాలుండగా, మూలవాగు పరివాహక ప్రాంతాలతో పాటు ఇతర గ్రామాల్లో సైతం రైతులు పంటలు నష్టపోయారు. అదేవిధంగా కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ దవాఖాన, పోలీస్‌స్టేషన్, లైబ్రరీ లాంటివి జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వట్టిమల్ల, బావుసాయిపేట, మామిడిపల్లి, వెంకట్రావుపేట, కొండాపూర్ గ్రామాల్లో పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మూలవాగు పొంగి చెక్‌డ్యాంలు,కాజ్‌వేలు, రోడ్లు,ప్రధాన రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో మూడు గ్రామాల్లో పూర్తిగా బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఇప్పుడు ఇప్పుడే గ్రామాలు కొలుకుంటున్నాయి. చెరువులు, కుంటలు నిండా కుండలను తలపిస్తున్నాయి. పొలాల్లో పెట్టిన ఇసుక మేటలు పెట్టడంతో వాటిని ఎలా తొలగించాలనే ఆలోచనలో రైతులు ఉన్నారు. కాగా వరదలకు పంటలు నష్టపోవడంతో పాటు ఈ యేడాది తిరిగి పంటలను సాగు చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఇసుక మేటలు తీసివేస్తేనే పంటల సాగు సాధ్యమవుతుంది. ప్రభుత్వం నుంచి కూడా ఎలాంటి సహాయం అందకపోవడం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. మండలంలో 378 ఎకరాల్లో పంట పొలాలు నష్టపోగా,384 రైతులు వరదతో నష్టం వాటిల్లినట్లుగా గుర్తించినట్లు వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ తెలిపారు. నష్టపోయిన గ్రామాల్లో నాయకులు పర్యటించడంతోనే సరిపెట్టుకుంటున్నారనీ, రైతులకు మాత్రం న్యాయం చేసింది ఏమి లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మరమ్మతులు చెపట్టి, నష్టపోయిన బాధితులకు వెంటనే పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ఓ మంచి పోలీస్‌గా ఎదగాలనే ఉద్దేశ్యంతో శిక్షణ

- రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ






**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఓ మంచి పోలీస్ అధికారిగా మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది ఎదగాలనే ఉద్దేశ్యంతో శిక్షణ కార్యక్రమాన్ని తనవంతు బాధ్యతగా ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో పని చేస్తున్న మహిళా హోంగార్డు స్థాయి అధికారి నుంచి ఎస్ఐ స్థాయి అధికారులకు రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభం అయ్యింది. ముఖ్య అతిథిగా సిపి రెమా రాజేశ్వరీ హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజు మంచిర్యాల జోన్ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందికి, రెండవ రోజు పెద్దపల్లి జోన్ మహిళా పోలీసులకు ఈ వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. మొదటి రోజులో భాగంగా లీడర్షిప్ ట్రైనింగ్, వర్క్ లైఫ్ బ్యాలెన్స్, స్ట్రెస్ మెనేజ్మెంట్, ఓవరాల్ వెల్నేస్‌పై చిందు హైదరాబాద్ సంస్థకు చెందిన సబినా, సురేష్, సారిక, శిక్షణ బృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఛాలెంజింగ్ పోలీస్ రంగంలో ఉద్యోగం రావడం గొప్ప విషయమని అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న మహిళా పోలీస్ అధికారులు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు వచ్చిన తరువాత ప్రొఫెషనల్ ఎఫిషియన్సీ పెంచుకోవడానికి, వారిలో ఉన్న చైతన్యాన్ని డెవలప్ చేసుకోవడానికి, వాళ్లకున్న కాన్ఫిడెన్స్‌ను ఇంప్రూవ్ చేస్తూ ఒక మంచి పోలీస్ అధికారిగా తయారు చేయడానికి యూనిట్ ఆఫీసర్‌గా తన బాధ్యతని, అందులో భాగంగానే ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి, జైపూర్ ఎసిపి మోహన్, బెల్లంపల్లి ఎసిపి సదయ్య, స్పెషల్ బ్రాంచి ఎసిపి వెంకటేశ్వర్లు, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి జె.నర్సింహులు, ఎఆర్ ఎసిపిలు సుందర్ రావు, ఎవో నాగమణి, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ మంగీలాల్, ఆర్ఐలు దామోదర్,మల్లేశం, విష్ణు ప్రసాద్ తదితరులున్నారు.

## జిల్లాలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

- 160 హోంగార్డ్స్ సిబ్బందికి షూ అందజేసిన జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలో పని చేస్తున్న హోంగార్డ్స్ సిబ్బందికి సంక్షేమానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డ్స్ సిబ్బందికి షూ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సిబ్బందికి ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ క్యాంపులు యోగ క్లాస్‌లు నిర్వహిస్తున్నామని అన్నారు. విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం ఉండుట ముఖ్యమని అందురూ ఆరోగ్యం మీద దృష్టి పెట్టాలని అందుకోసం యోగ వ్యాయామాలు రోజు వారి దిన చర్యలో భాగం చేసుకోవాలని అన్నారు. బందోబస్తుల నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. 160 మంది హోంగార్డ్స్ సిబ్బందికి షు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి హెడ్ కాన్స్టేబుల్ రవీందర్ హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.